THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

J20627

శ్రీమద్భగవద్గీత
(గద్యానువాదము)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 228 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. బుధవారం 21-11-1951 వెల 1 అణా, హాలీ 0-1-2.

బొంబాయిలో పెట్రోలుశుద్ధి కర్మాగార స్థాపనకు సంప్రదింపులప్రారంభం

ఆయుధ విసర్జనకు పశ్చిమ రాజ్యాల ప్రణాళిక ప్రతిపాదన

ప్రాక్పశ్చిమాలను సమాధానపరిచే ప్రయత్నాలు

పారిస్, నవంబరు 19: భద్రతామండలి అధికారం క్రింద ఒక "నిరాయుధీకరణ సంఘం" నియమించాలని కోరుతూ అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ ఈరోజున ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఒక తీర్మానం ప్రతిపాదించారు.

సమితి పరమాణుశక్తి సంఘము, సాంప్రదాయకమైన ఆయుధాల సంఘాలస్థానంలో ఈ నిరాయుధీకరణ సంఘం పనిచేస్తుంది. (ఈ తీర్మానం వివరాలు నిన్నటి 'ఆంధ్ర పత్రిక'లో ప్రచురింపబడినవి.)

తన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఎచిసన్ ఇలా చెప్పారు:- "ప్రపంచ దేశాల సాయుధ బలాలను, ఆయుధాలను పరిమితంచేసే క్రమంగా తగ్గించడం సులభమైన కార్యంకాదు. ఇందుకు గాను ప్రచారాత్మకమైన నినాదాలు కాక కార్యాచరణ అవశ్యకం. అందువల్లనే ఈసమస్య లన్నిటిని పరిశీలించి ఆచరణ సాధ్యమైన మార్గాలు నిర్దేశించే నిమిత్తం మొదట ఒక అంతర్జాతీయ వ్యవస్థను నెలకొల్పవలసి ఉన్నది.

మరొక ప్రపంచ యుద్ధం సంభవించకుండా చేసేప్రయత్నంలో సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన శాంతి పథకానికి రాజకీయ సంఘపు ఎజెండాలో అయినవ స్థానమొయ్యవలసినది.

చిన్నరాజ్యాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలు

ప్రపంచ దేశాల నిరాయుధీకరణకు పశ్చిమ రాజ్యాలు, సోవియెట్ యూనియన్ విడివిడిగా రెండు పథకాలు ప్రతిపాదించినవి. ప్రాక్పశ్చిమ దేశాలను సమాధాన పరచి, ఉభయపక్షాలకు అంగీకార యోగ్యమైన పథకంతయారు చేయడానికి ఉన్న అవకాశాలను కొన్ని చిన్న రాజ్యాలు పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈదృష్ట్యా ఇంతవరకు ప్రయత్నాలు చేస్తున్న దేశాలలో ఇండియా, ఇజ్రేల్, కెనడాలు ఉన్నవని ఇక్కడి విశ్వసనీయమైన వర్గాల వారు తెలుపుతున్నారు.

ప్రాక్పశ్చిమాల పథకాలు పరిశీలించి, వాటిలో ఒండొంతిని పోలి ఉన్న ప్రతిపాదనలు ఏవో తెలుసుకొనడానికిగాను చిన్నరాజ్యాలు తటస్థ దేశాలు కలిగిన ఒక ఉపసంఘం నియమించాలని పైదేశాలు తలుస్తున్నవట.

ఆ పథకాలలో ఉభయ పక్షాలకు అంగీకార యోగ్యంకాగల ప్రతిపాదనలు ఉన్నట్లు చాలమంది పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఈక్రింద సూచించిన విషయాలపై ఉభయ పక్షాలకు అంగీకారం ఉన్నది:

(1) ఆటంబాంబులపై నిషేధించడము. (2) ఆటమిక్ ఆయుధాల తయారుపై, అంతర్జాతీయ కంట్రోలు ఉంచడము. (3) ప్రపంచ దేశాల సాయుధ బలాలు, ఆయుధాల వివరాలు తెలుసుకొనడం. (4) ఆయుధాలు, సాయుధ బలాలు పరిమితం చేయడంపై అంతర్జాతీయ ఒడంబడిక జరుపుకొనడము (5) నిరాయుధీకరణపైదర్శకు ప్రపంచ దేశాల సమావేశం జరపడము.

కొరియా యుద్ధ విరమణ సంప్రదింపులు

అమెరికాపై చైనా ప్రధాని ఆరోపణ

హాంకాంగ్, నవంబర్ 19: "సంప్రదింపులను భగ్నపరచటానికి మిత్రరాజ్యాలు లజ్జారహితంగా వేస్తున్న ఎత్తులను కట్టిపెట్టినప్పుడే కొరియాలో యుద్ధవిరమణ సాధ్యపడగలదు. అమెరికన్‌లు చిత్తశుద్ధితో వ్యవహరించక పోవటంవల్లనే వాలుగు నెలల నుంచీ సంప్రదింపులు జరుగుతున్నా ఒప్పందం కుదరటంలేదు" అని చైనా ప్రధాని, విదేశాంగ మంత్రీఅయిన చౌ ఎన్‌లై నేడు ఉద్ఘాటించారు.

ఈ ప్రకటనను పెకింగ్ రేడియో నేటి ఉదయం ప్రసారం చేసింది.

యుద్ధ విరమణ కుదరకుండా చేస్తే ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితి యథాప్రకారంగా ఉంటుందనీ, అప్పుడు తాము యుద్ధసన్నాహాలను నిరాటంకంగా జరుపుకోవచ్చుననీ ఉద్దేశపడి, అమెరికా సంప్రదింపులను భగ్నపరుస్తున్నదని ఆయన ఆరోపించారు.

అగ్రరాజ్య పరిపాలనను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఈ విధంగా నివరించారు.

అయిదు అగ్రరాజ్యాలమధ్య శాంతి ఒప్పందం జరగాలని చైనా కోరుతున్నది. రష్యా, చైనాలు పాల్గొనండే, ప్రధాన అంతర్జాతీయసమస్యల పరిష్కారం సాధ్యపడదు. ప్రపంచ శాంతికి సోవియెట్ ప్రతినిధి విషిన్‌స్కీ ప్రతిపాదించిన ప్రణాళిక ప్రపంచ యుద్ధాన్ని అరికట్టి, భద్రతను దృఢపరచటానికి అత్యుత్తమ ప్రతిపాదన అని మేము విశ్వసిస్తున్నాము.

అంతేవారీగా, క్రమ క్రమంగా, ఆయుధాలు తగ్గించాలని ప. రాజ్యాలు చేసిన ప్రతిపాదన కేవలం తమ దురాక్రమణ సన్నాహాలను కప్పిపుచ్చటానికి చేయబడ్డ బూటకప్రతిపాదనేనని చెప్పక తప్పదు. ఐనప్పటికి ప్రపంచ శాంతికోడ్పడే విధానాన్నే బలపరుస్తున్నది.

రెండో ప్రపంచయుద్ధం అయినప్పటినుంచీ అమెరికా అతి క్రూరంగా అనుసరిస్తున్న దురాక్రమణకు నిదర్శనాలుగా వీటిని చెప్పవచ్చును. (1) ఫార్మోజా ఆక్రమణ (2) ఎదటివర్గంతో సంబంధం లేకుండా, విడిగా జపానుతో ఒప్పందం చేసుకోటం (3) జపానుని ఆయుధ సన్నద్ధం చేయటం, పసిఫిక్ దేశాలతో ఒప్పందాలు చేసుకొనటం.

అట్లాంటిక్ ఒప్పందాన్నీ, విదేశాల్లో అమెరికా నెలకొల్పిన యుద్ధ స్థావరాలను సమితి నియమావళికి విరుద్ధమని ప్రకటించాలి. ఆణుశక్తి ఆయుధాల నిషేధానికి సమితి పర్యవేక్షణ సంఘాన్ని స్థాపించాలి."

కొరియా సంప్రదింపులు

టోక్యో, నవంబరు 19: కొరియా యుద్ధ విరమణ సంప్రతింపులు 21 తేదీ వరకూ వాయిదాపడ్డవి. ప్రస్తుతి యుద్ధరంగాన్నే హద్దుగా అంగీకరించాలన్న కమ్యూనిస్టు ప్రతిపాదనకు అంగీకరించని మిత్రి ప్రతినిధులు చేసిన ఎదురు ప్రతిపాదనలకు జనాభిప్రాయాన్ని తెలుసుకొనవలసి ఉన్నదని కమ్యూనిస్టు ప్రతినిధులు పేర్కొనారు.

మూడు రోజుల క్రిందట మిత్రసేనలు ప్రారంభించిన 'పరిమిత' సంపేయాత్ర అంతటా స్తంభించిపోతున్నది.

నైఋతి ఆఫ్రికాపై చర్చ వాయిదా

పారిస్, నవంబరు 19: నైఋతి ఆఫ్రికా దక్షిణాఫ్రికా అధికారము క్రింద ఉంచవలెనా లేదా అను సమస్యపై సమితి ధర్మకర్తృత్వసంస్థ చర్చ వాయిదాపడినది.

పెట్రోలు కంపెనీల ప్రతినిధివర్గములరాక

అమెరికాలో మరొక ఆటంబాంబు ప్రేలుడు

లాస్‌వేగాస్, నవంబరు 19: నెవాడా ఎడారిలోని యుక్కా ఆటమిక్ ఆయుధాల పరీక్షా ప్రదేశంలో ఈరోజున ఒక ఆటంబాంబు ప్రేల్చబడినది. ఈ పరీక్షలో సైన్యాలు కూడా పాల్గొన్నవి.

ఈ సందర్భంలో అధికారరీత్యా జరిగిన ప్రకటనలో ఇలా ఉన్నది:- "యుద్ధరంగంలో రక్షణ స్థావరాలు నిర్మించే సాంకేతిక నిపుణులు, సైనికులు, యుద్ధపరికరాలు కూడా నేటి పరీక్షలో పాల్గొనడం జరిగినది. ఆటమిక్ ఆయుధాల ప్రేలుడువల్ల ఇతర యుద్ధపరికరాలలో వచ్చే మార్పులు పరిశీలించడానికిగాను ఈ పరీక్ష జరిగినది. నేటి పరీక్ష విజయవంతంగా జరిగింది." లాస్ వేగాస్‌కు ఎలాంటి చప్పుడు కాని వినపడలేదు. పదాతిబలాల అధిపతి మేజర్ జనరలు విలియమ్ ఎస్. లాటర్ కూడా నేటి పరీక్షలో పాల్గొన్నారు.

మద్రాసువద్ద స్థాపించాలని ఒక కంపెనీ అభిప్రాయం

బొంబాయి, నవంబర్ 19: బొంబాయిలో ఏడాదికి 10 లక్షల టన్నుల పెట్రోలును శుద్ధిచేసే కర్మాగారాన్ని నెలకొల్పే విషయమై భారతప్రభుత్వంతో చర్చించటానికి షెల్ పెట్రోలియం కంపెనీ, బర్మా ఆయిల్, బర్మాషెల్ (ఇండియా) కంపెనీల ప్రతినిధులు ఈవేళ లండన్‌నుంచిఇక్కడికి వచ్చారు. బర్మాషెల్ కంపెనీ మానేజింగ్ డైరెక్టర్ జాక్స్ రిచ్మండ్ నాయకత్వాన వచ్చిన ఈ ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చినవెంటనే ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లిపోయారు.

భారతప్రభుత్వం ఈ కర్మాగార విషయమై శ్రీధర్ ఆయిల్ కంపెనీ (అమెరికా) తో చర్చించింది. ఈ కంపెనీ బర్మా ఆయిల్ కంపెనీ-ఈ రెండూ బొంబాయి కర్మాగారాన్ని బొంబాయికి సమీపంలోనే ఉన్న ట్రాంబే ద్వీపాన్ని సిఫార్సుచేసినట్లు తెలుస్తున్నది. కాలెక్స్ (అమెరికన్) కంపెనీ ప్రతిపాదించే కర్మాగారం మద్రాసుకు సమీపంలో ఉంటుదని తెలుస్తున్నది. కాలెక్స్ కంపెనీ ప్రతినిధులుకూడా ఈ సెలాఖరుకు ఈ దేశానికి వస్తారు. శాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీ నిపుణులు ఇటీవలనే బొంబాయి రేవు ప్రాంతాన్ని పరిశీలించారు.

అమెరికన్ కంపెనీ మరతులు

ఈ కంపెనీ (అమెరికన్) ఈ కింది మరతులమీద బొంబాయి కర్మాగార స్థాపనకు అంగీకారాన్ని చూపినట్లూ, వాటికి భారత ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లూ తెలుస్తున్నది.

(1) ఈ కర్మాగారాన్ని 30 సంవత్సరాలకూ జాతీయం చేయకూడదు. ఆతరవాత అట్లాచేస్తే, కంపెనీకి పూర్తి పరిహారం చెల్లించాలి. (2) దిగుమతి చేసిన నూనె కంటే చౌకధరలకు ఇందులో తయారయే నూనెను ఇండియాలో అమ్మాలని భారత ప్రభుత్వం కోరకూడదు. (3) కర్మాగారానికి కావలసిన ముడి నూనెను దిగుమతి సుంకం లేకుండా భారతప్రభుత్వం తెప్పించుకోనివ్వాలి. (4) కర్మాగారం కంపెనీ యాజమాన్యంలో, దాని ఆధిపత్యం కింద నడుపబడుతుంది.

వీటికి ప్రతిఫలంగా ఆ కంపెనీ భారతీయులకు కర్మాగార నిర్వహణలో శిక్షణ ఇస్తుంది. బర్మా ఆయిల్ కంపెనీ, కాలెక్స్ కంపెనీలు కూడా ఇటువంటి మరతులనే ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

ఒక్క అభిప్రాయభేదం

కంపెనీకీ, ప్రభుత్వానికీ ఒక్క అంశంమీద తప్ప మిగిలిన విషయాలన్నిటిమీదనూ సమాధానం కుదిరినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. తాము యెంతో భారీగా పెట్టుబడి పెట్టవలసి ఉన్నది. కనుక పెట్రోలు ధరలను ఇతరత్రా వున్న ధరలకన్నా 10% యెక్కువ చేస్తామని కంపెనీ చెపుతున్నది కాని ప్రభుత్వం దానికి అంగీకరించటంలేదని తెలుస్తున్నది.

అంతర్జాతీయ సమస్యల పట్ల బ్రిటిషు వైఖరి

సోవియట్ విధానంమీద ఈడెన్ విమర్శ

లండన్, నవంబర్ 19: కన్సర్వేటివ్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి ఈడెన్ నేడు కామన్సులో మాట్లాడుతూ అంతర్జాతీయ సమస్యలపట్ల బ్రిటిష్ వైఖరిని వివరించారు. అందులో ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నవి:

అగ్రరాజ్య సమావేశం:- ప్రత్యేక, పరిమిత సమస్యలపై చర్చించటానికి అగ్రరాజ్య విదేశాంగ మంత్రులతోనూ, ఇంకెవరితోనయినా సంప్రదించటానికి మేము సిద్ధం.

తూర్పు - పశ్చిమ విభేదాలు - విషిన్‌స్కీకి తన ధోరణే తప్ప ఎదటివారి అభిప్రాయం అనదు. తూర్పు, పశ్చిమ వర్గాలమధ్య రాజకీయ సంబంధాలు బొత్తిగా లేనట్లే చెప్పవచ్చును.

ఆయుధ విసర్జన-పశ్చిమ రాజ్యాలు సోవియెట్ ప్రతిపాదన కోరినట్లు సాధారణాయుధాలనూ, అణుశక్తి అస్త్రాలనూ కలిపి చర్చించటానికి అంగీకరించినవి. అట్లాంటిక్ ఒప్పందం సోవియట్ 'మొండి' తనానికి ఫలితమే.

కొరియా - పదిరోజుల్లో విదేశీ సేనలన్నీ 38వ అక్షాంశ రేఖనుంచి వెనక్కు రప్పించి, మూడు నెలలలో కొరియానుంచి పూర్తిగా ఉపసంహరించాలని విషిన్‌స్కీ చేసిన సూచనకు బ్రిటన్ అంగీకరించగు. ఆ అంశాలు యుద్ధ విరమణకు తరవాతే ఆలోచించవలసినవి.

ఐ. సి. యస్. ఉద్యోగుల భార్యలు: ఎన్నికలు

మదరాసు, నవంబరు 20: ఐ. సి. యస్. ఉద్యోగులభార్యలు ఎన్నికల్లో అభ్యర్థులుగ నిలబడవచ్చును.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నిబంధనల ననుసరించి ఉద్యోగులు, ఉద్యోగులమీద ఆధార పడినవారు రాజకీయాల్లో పాల్గొన కూడదనే నిబంధన వుంది. అయినా ఐ. సి. యస్. ఉద్యోగ నిబంధనలు వేరుగ వున్నందున ఈనిబంధన ఐ. సి. యస్. ఉద్యోగుల భార్యలకు వర్తించదని ప్రభుత్వ ఉద్యోగి ఒకరు చెప్పారు.

పాకిస్థానుకు బ్రిటిష్ జెట్ పోరాట విమానాలు

నికోసియా, నవంబరు 19: 36 జెట్ పోరాటవిమానాలను సప్లయి చేయవలసినదిగా బ్రిటనును పాకిస్థానుకోరింది అందులో యింతవరకు 9 జెట్ పోరాటవిమానాలు సప్లయి చేయబడినవి. 4 విమానాలు ఇదివరకే రెండునెలల క్రిందట డెలివరీ చేయబడినవి. తిరిగి యీ విమానాల సప్లయి యిప్పుడు సాగింపబడినది.

గత 15 దినములలో 4 జెట్ పోరాట విమానాలు సైప్రస్‌లోని నికోసియా మీదుగా పాకిస్థానుకు వెళినవి. అయిదవ విమానం నేటి సాయంకాలం నికోసియాలో దిగి, తిరిగి కావలసిన తైలం పూరించుకొని పాకిస్థానుకు వెళ్లింది.

ఇజ్రేల్ అధ్యక్షుడుగా తిరిగి నెయిజ్‌మన్ ఎన్నిక

జెరూసలెమ్, నవంబరు 19: ప్రముఖ యూదునాయకుడు డాక్టర్ చైమ్ వెయిజ్‌మన్‌ను ఇజ్రేల్ పార్లమెంటు ఈరోజున తిరిగి ఇజ్రేల్ అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

కామన్వెల్తు ఆర్థిక సమావేశం

లండన్, నవంబరు 19: స్టర్లింగు ప్రాంతపు ఆర్థిక పరిస్థితిపై చర్చలకు వచ్చే జనవరిలో లండన్‌లో జరిగే సమావేశంలో పాల్గొనవలసినదంటూ బ్రిటన్ పంపిన ఆహ్వానాలను కామన్వెల్తు రాజ్యాలన్నీ అంగీకరించినట్లు వైట్‌హాల్ అధికారిత్వ ప్రకటన జరిగినది.

ఈజిప్టుకు రష్యా ఆర్థిక సహాయ సూచన

పారిస్‌లో రాయబారాల ప్రారంభం

పారిస్, నవంబరు 19: ఈజిప్టు సహాయం చేయగోరుతున్నట్లు సోవియెట్ యూనియన్ సూచించినదని ఇక్కడి విశ్వసనీయమైన వర్గాలవారి వల్ల తెలుస్తున్నది.

ఈ సందర్భంలో సమితిలోని ఈజిప్టు శాశ్వత ప్రతినిధి మహమ్మద్ ఫౌజీ బే, సోవియెట్ ప్రతినిధి సైమియోన్ సరాట్కిన్ రాయబారాలు ప్రారంభించినట్లు కూడా తెలుస్తున్నది. ఈ ఉభయులు క్రిందటివారం రెండు పర్యాయాలు రహస్యంగా సమావేశమైనారట.

అమెరికాలో క్రొత్త భారత రాయబారి

శ్రీ వినయరంజన్‌సేన్

వాషింగ్టన్, నవంబరు 19 ఇప్పుడు ఇటలీలో భారత రాయబారిగా వున్న శ్రీ వినయరంజన్‌సేన్ అమెరికాలో భారతి రాయబారిగా వుంటారని భారతి రాయబారివర్గంలో అధికారరీత్యా తెలిసింది. సేన్‌గారు నవంబరు 21 తేదీన రోమ్‌లో బయలుదేరి నవంబరు 26 న వాషింగ్టన్‌చేరి శ్రీమతి విజయలక్ష్మిపండిట్ స్థానమును ఆక్రమిస్తారు. భారత ప్రధాని పండిత నెహూగారి ఈ నియామకమును ప్రెసిడెంటు ట్రూమను, అమెరికన్ విదేశాంగశాఖవారు ఆమోదించారు.

ఇస్మాయిలియా సంఘర్షణలకు బ్రిటిష్ సైన్యాలదే బాధ్యత

ఈజిప్టు దేశాంగశాఖామంత్రి ఆరోపణ

కైరో, నవంబరు 19: ఇస్మాయిలియాలో నిన్న జరిగిన సంఘర్షణలకు బ్రిటిష్ వారే సంపూర్ణంగా బాధ్యులని ఈజిప్టు దేశాంగ శాఖామంత్రి ఫువాద్ సిరాగ్ ఎల్‌దీన్ పాషా ఈరోజున ప్రకటించారు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఆయన ఇంకా ఇలా చెప్పారు:- "బ్రిటిష్ సైనికులు సాయుధ లారీలలో వచ్చి, ఈజిప్టు పోలీసు బారక్కులపై తుపాకులు కాల్చారు.

కొందరు ఈజిప్షియన్ కాపలా పోలీసులు గాయపడ్డారు. ఆ పోరాటంలో నిహతులైన బ్రిటిష్ సైనికుల మృతదేహాలు, గాయపడినవారు బారక్కుకు వెలుపల నే దొరికారు. బ్రిటిష్ సైనికులు నగరానికి వెలుపల తమ శిబిరాలలో ఉండక, నగరమధ్యలో తిష్ఠవేశారు. నగరంలో ఉన్న ఇతర బ్రిటిష్‌వారు కూడా వారికి తోడ్పడుతున్నారు."

ఇస్మాయిలియా సంఘర్షణల పరిణామంగా కైరోలో తీవ్రత ఏర్పడినది. విద్యార్థులు తమ విద్యాలయాలు విడిచి బయటికివచ్చి, "మా సోదరుల హత్యకు ప్రతీకారం తీర్చుకొనడానికి మాకు ఆయుధాలు ఇవ్వా"లని నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరిపారు.

నగరంలోని విదేశీ రాయబార కార్యాలయాల రక్షణకు తగిన బందోబస్తు జరిగినది. ప్రధాని నహాస్ పాషా దేశాంగ శాఖా మంత్రితోను, ప్రధాని భద్రతాశాఖాధికారులతోను సూయజ్ కాలువ ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితులపై సంప్రతింపులు జరిపారు.

ఇస్మాయిలియాలో ఈ రోజున ఎట్టి సంఘర్షణలు జరుగలేదు. బ్రిటిష్ సైనికులు ఇంకా కొన్ని వీధులను ఆక్రమించుకుని ఉన్నారు. ఈజిప్షియన్ పోలీసులు మామూలుగా తిరిగి తమతమ విధులలో ప్రవేశించి నగరంలో గస్తీచర్యలు జరుపుతున్నారు.

ఎక్‌సైన్ చర్యలు

సూయజ్ కాలువ ప్రాంతంలోని బ్రిటిషు సైన్యాల అధిపతి జనరల్ ఎర్‌సైన్ ఈరోజున ఒక రహస్య ప్రదేశంలో సూయజ్ ప్రాంతపు ఈజిప్షియన్ గవర్నరు ఘుజలీ బేతో సమావేశమై, సూయజ్ ప్రాంతంలో సంఘర్షణలు జరుగకుండా నిరోధించడానికి తీసుకొన వలసిన చర్యలపై చర్చించారు.

కొలదిగంటల వ్యవధిలో బయలు దేరడానికి సంసిద్ధంగా ఉండమని ఇస్మాయిలియా నగరంలోని బ్రిటిషు వారి కుటుంబాలకు బ్రిటిషు సైన్యాధికారులు సూచించారు. ఇస్మాయిలియాలో జరిగిన సంఘర్షణల ఎలితంగా ఆ కుటుంబాలను సాధ్యమైనంత త్వరలో అక్కడినుండి తరలించమని జనరల్ ఎరెస్కైన్ ఉత్తర్వు చేశారు.

ఇస్మాయిలియా సంఘర్షణలలో ఇంతవరకు అయిదుగురు బ్రిటిషు అధికారులు నిహతులైనట్లు బ్రిటిషు సైన్యాధికారుల ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు. యీరోజు ఉదయం ఒక నిర్మానుష్యమైన వీధిలో ఇద్దరు బ్రిటిష్ సైన్యాధికారుల మృతిదేహాలు దొరికినవి.

ఇరాక్ మధ్యవర్తిత్వం

బ్రిటన్‌తో ఏర్పడిన వివాదంలో మధ్యవర్తిత్వం నెరపవలసినదని ఇరాక్‌ను అభ్యర్థించలేదనీ, ఇరాక్ ప్రధాని ప్రస్తుతం లండన్‌లో బ్రిటిషు ప్రభుత్వంతో జరుపుతున్న సంభాషణలు గురించి ఈజిప్టు ప్రభుత్వానికి తెలియదనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీరోజున చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి యిప్పుడేమీ తొందరలేదు

ప్రజాపార్టీ వైఖరివివరిస్తూ కృపలానీసమాధానం

విజయవాడ, నవంబరు 20: కిసాన్ మజ్‌దూర్ ప్రజాపార్టీ నాయకుడైన జె. బి. కృపలాని, నిన్న రాత్రి యిక్కడి బహిరంగసభలో ప్రసంగిస్తున్న సమయంలో కొంతమంది వ్యాయామాలు వేశిన ప్రశ్నలు వాటికి కృపలాని యిచ్చిన సమాధానాలు.

ప్రశ్న: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని మీ పార్టీ బలపరుస్తుందా?

సమాధానం: భాషారాష్ట్ర నిర్మాణం పద్ధతి సోషలిస్టు పార్టీ యేర్పరచినదా?

ప్రశ్న: మీ పార్టీ మనస్ఫూర్తిగా తీర్మానించలేదు.

సమాధానం: మనస్ఫూర్తిగా మీరు తీర్మానం చేయండి. మేము దాన్ని ఆమోదిస్తాం. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో ఏదైనా ఆటంకాలుంటే, వాటిని తొలగించుకో ప్రయత్నించండి. కోస్తా ఆంధ్రులు రాయలసీమ ఆంధ్రులు ఒక సమాధానానికి రండి. మద్రాసు సమస్యనుకూడా పరిష్కరించుకోండి. మా పార్టీ అధికారంలోకి వస్తే సంటనే ఆంధ్ర రాష్ట్రం నిర్మిస్తాము.

ప్రశ్న: ప్రభుత్వ భాగ్యాతిలు కర్తవ్యం ఏమిటి?

స: ఒక గాంధీ నిర్మాణంచేయడానికి ప్రభుత్వం కొందరి తిలలు పగులగొట్టాలి. మీరు మధ్యవర్తిత్వాన్ని కోరుతున్నటయితే, కోస్తా ఆంధ్రుడు దాని రాయలసీమ ఆంధ్రుడు గాని మధ్యవర్తిత్వం జరపడానికి మీరు ఒప్పుకోరు. మధ్యవర్తి తీర్పు మీకు నచ్చకపోతే, ప్రభుత్వం ఆ తీర్పును అమలుజరపడానికి కొందరి తిలలు పగులగొట్టాలి. మీరు కోరేది అదేనా?

ప్ర: ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి.

సమా:- భాషారాష్ట్రాల నిర్మాణం తక్షణంజరుగవలసినదిగారు. అది విద్యాపంతులకు సంబంధించినట్టిది. మేము వాగ్దానంచేయం కొని, మేము అధికారంలోకి వచ్చిన సంటనే అన్ని సమస్యలూ పరిష్కరిస్తాము. ఇప్పుడు మేము కోరేదల్లా న్యాయమైన పరిపాలన లందకొండినం, బ్లాకుమార్కెట్లు నిర్మూలన మాత్రమే.

ఎన్నికలలో సంస్థానాధీశుల పోటీ

న్యూఢిల్లీ, నవంబరు 20: రాజస్థాన్ నుంచి జోధ్‌పూర్ మహారాజు, బికానీర్ మహారాజు, ధౌంగర్‌పూర్, కొత్త సంస్థానాధీశులు ఎన్నికల్లో పోటీ చేయ సన్నాహాలు తెలుస్తున్నది.

వివిధ నియోజకవర్గాలలో ఆంధ్ర అభ్యర్థుల నామినేషన్లు

మద్రాసు, నవంబరు 20: ఈ దిగువ పేర్కొనిన అభ్యర్థులు యూనియన్ ప్రజాసభకు రాష్ట్రశాసనసభకు ఆయా రాజకీయ పక్షాల తరఫునూ, స్వతంత్ర అభ్యర్థులుగను, నామినేషన్లు దాఖలుచేశారు.

ప్రజాసభ

విశాఖపట్నంజిల్లా

విశాఖపట్నం: శ్రీ డి. వి. రామస్వామి (కాం).

తూర్పుగోదావరిజిల్లా

రాజమండ్రి: శ్రీమతి సుమ్మిడిదల దుర్గాబాయమ్మ (కాం) శ్రీ అవసరాల రామారావు (స్వ).

పశ్చిమగోదావరిజిల్లా

ఏలూరు: పర్. యస్. బి. రామమూర్తి (ప్రజాపార్టీ) శ్రీ బయ్యా సూర్యనారాయణమూర్తి షె. కా. రి. (ప్రజాపార్టీ) శ్రీ సోరి హనుమాయణమూర్తి (కమ్యూ).

కృష్ణాజిల్లా

విజయవాడ: శ్రీ వల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ) శ్రీ కడియాల గోపాలరావు (కమ్యూ).

గుడివాడ: శ్రీ యార్లగడ్డ వెంకటకృష్ణరావు [కమ్యూ].

గుంటూరుజిల్లా

తెనాలి: శ్రీ కొత్తా రఘురామయ్య [కాం].

నర్సరావుపేట: గాదె సింహాచలం [రామరాజ్య పరిషత్తు].

చిత్తూరుజిల్లా

శ్రీ వి. గంగాధరరావు [రి] [కాం] శ్రీ సి యల్. నరసింహారెడ్డి [కృషిక్ లోకపార్టీ] తిరుపతి: శ్రీ యం. అనంతశయనం అయ్యంగారు [కాం].

కర్నూలుజిల్లా

కర్నూలు: శ్రీ రాయసం శేషగిరిరావు [స్వ] శ్రీ యస్. వాగప్ప ఎం. ఎల్. ఎ [కిసాన్ మజ్‌దూర్ ప్రజాపార్టీ].

కడపజిల్లా

శ్రీ పి. బసిరెడ్డి [కాం] ఎస్. సంజీవరెడ్డి [స్వ].

అనంతపురం జిల్లా

పెనుకొండ: శ్రీ కల్లూరి సుబ్బారావు ఎం. ఎల్. ఎ. (కాం) శ్రీ కె. యస్. రాఘవాచార్లు (కె. యం. పి.) అనంతపురం: శ్రీ పి. లక్ష్మయ్య (కాం).

బళ్లారిజిల్లా

బళ్లారి: శ్రీ మహాబలేశ్వరప్ప(స్వ) శ్రీ గాదె లింగప్పగౌడు. (స్వ.)

రాష్ట్రశాసనసభ

విశాఖజిల్లా

విశాఖపట్నం: శ్రీ తెన్నేటి విశ్వనాథం (ప్రజాపార్టీ) చోడవరం: శ్రీ కందర్ప రామేశం (కృషిక్ లోకపార్టీ) పిల్లా పద్మశీనాయుడు (స్వ) పాలవలస: బి. జి. నరసింగరావు.

భీమునిపట్నం: శ్రీ కె. వి. కె. వల్లభరావు (కమ్యూ)

అలమండ: శ్రీ కె. వి. పద్మనాభరాజు, కృంగవరపుకోట శ్రీ అల్లు జోగినాయుడు (ప్రజాపార్టీ).

తూర్పుగోదావరి

కాకినాడ: శ్రీ రమణం రామమూర్తి బూరుగుపూడి: శ్రీ ఉల్లి సత్యనారాయణమూర్తి (ప్రజాపార్టీ) అమలాపురం: (రి) శ్రీ పండు లక్ష్మణస్వామి రాజోలు: శ్రీ ముప్పర్తి వెంకటరత్నం, రాజోలు(రి) శ్రీ బోయి భీమన్న.

పశ్చిమగోదావరి

ఏలూరు: శ్రీ కంథంపాటి కన్నయ్య (స్వ) గారపాటి సత్యనారాయణ (కమ్యూ) చింతలపూడి: శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (ప్రజాపార్టీ).

కృష్ణాజిల్లా

బందరు: శ్రీ కాళ్లపల్లి అచ్యుతరామయ్య (కాం) శ్రీ పోతిరాజు శోభనాచలపతిరావు (కాం) శ్రీ

2 వ పేజీ చూడుడు

అజీర్ణబాధ అంత మొందింది
బాధితులకందరికీ గొప్పశుభవార్త
నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ చాలాప్రమాదకరమౌతుంది
మీకు వాస్తవంగా చాలా ఇష్టమైన ఆహారపదార్థాలను సేవించిన ప్రతిసారీ మీరు అజీర్ణబాధను భరింపవలసి వస్తున్నదా? వేలకొలది ప్రజలు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు సహాయంతో తిరిగి రుచ్యమైన కూరలు, పచ్చళ్లు మొదలగు పంచరక్తపరమన్నాలతోకూడిన ఆహారాన్ని తనివి తీరునట్లు తిని ఆనందించవచ్చునని గ్రహించుకుంటున్నారు. ఈ అద్భుతౌషధం అన్నిరకాల అజీర్ణబాధలనూ అణచి వేయడమేకాక, అజీర్ణానికి మూలకారణమైన పరిస్థితినే చక్కబరుచుకునేలాగ శరీరానికి తోడ్పడుతుంది.
మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు ప్రపంచమంతటా వేలకొలది ప్రజలకు గల అజీర్ణబాధలను నివారించి, వారికి ఇష్టమైన ఆహారపదార్థాలను ఇష్టంవచ్చినప్పుడే సేవించే భాగ్యాన్ని కలగజేసి, వారికి నూతన జీవితానందం చేకూర్చినది.
జ్ఞాపకం ఉంచుకొండి-మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు జగద్విఖ్యాతమైనది-కనుక, అనేకమంది దీనిని అనుకరించడానికి ప్రయత్నిస్తారు. అందువలన "అలెక్స్. సి. మెక్లీన్" సంతకం ఉన్న అసలైన పడుకునే మీరు జాగ్రత్తగా కనిపెట్టికొనాలి.


మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు
వ్యాపార వివరాలకై వ్రాయండి:- జె. ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్

గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక బ॥ సప్తమి

1951 సం॥ నవంబరు 21 బుధవారం

బు॥ సప్తమి ప 12-28 ఆశ్రే ప 2-30 వ్వ్యాం రా 3-41 ల 5-26 కు.

బు॥ అష్టమి నవంబరు 22 గురువారం గు॥ అష్టమి ప 2-24 మఘ సా 4-52 వ్వ్యాం రా 1-26 ల 3-8 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొనరించిన పరిపాలనము, యుపయోగము తన మనంబును కగు ఈ పొరులకు నవిసేయుటకునికి పరాయణము పరమధర్మనవమును కెంన్. (మహాభారతము)

ఖర సం॥ కార్తిక బ॥ సప్తమి

బుధవారం

బ్రిటిష్ విదేశాంగ విధానం

పార్లమెంటులో విదేశాంగ విధానాన్ని గూర్చిన చర్చను ప్రారంభిస్తూ బ్రిటిష్ విదేశాంగ మంత్రి అంథోనీ ఈడెన్ అవిధానంయొక్క స్వరూపం ఎట్లావుంటుందో వివరించారు.

ఈ వివరణను గూచినంత మాత్రంచేతనే టోరీల విధానానికి, కార్మిక ప్రభుత్వం అనుసరించిన విధానానికి తేడా ఏమీ లేదని తేలిపోతున్నది. ప్రాక్పశ్చిమ ఐరోపా రాజ్యాల మధ్య ఏర్పడివున్న తగాదాల దగ్గరనుంచి ఈజిప్టువరకు గల ఏ ఒక్క సమస్య విషయంలో గాని, వీరి విధానం కార్మిక ప్రభుత్వవిధానంకన్నా భిన్నంగా వుంది అని అనడానికి ఆస్కారం ఎచ్చటా కన్పించడం లేదు.

ముఖ్యంగా మధ్యప్రాచ్య సమస్యలనుగూర్చి బ్రిటిష్ విదేశాంగమంత్రి చేసిన వ్యాఖ్యానం యథార్థ విషయాలకు దూరమైందిగా వుంది. ఒక మూల ఈ దేశాలలో జాతీయవాదం బాగా తలఎత్తి విస్తృత ప్రచారంలోకి వచ్చినదన్న విషయాన్ని గుర్తిస్తూ, ఆ జాతీయవాదం ఆంతరంగికి సమస్యలను కిప్పివుచ్చడానికి వినియోగించబడుతున్నదని వ్యాఖ్యానాలకు దిగడం, తోచిన యథార్థాలను తోచినట్లు అంగీకరించడానికి బ్రిటన్ వెనుకంజ వేస్తున్నట్లే భావించగలట్లు చేస్తున్నదికాని ఈడెన్ వాదాన్ని సర్వజనాంగీకార యోగ్యమైన దానినిగా భాసింపచేయడం లేదు.

ఇప్పుడు ఈజిప్టు సమస్యను, పరిష్యా సమస్యను పరిష్కరించడానికి ముందుగా, వారు కొన్ని షరతులకు తల ఒగ్గాలని వాదించడం, ఆ సమస్యలను తీసుకుపోయి అంతర్జాతీయ రాజకీయాలకు ముడిపెట్టడం చూస్తే, ఈ అంతర్జాతీయ రాజకీయాల తెరవెనుక నాటకంగా మమ్మల్ని బ్రిటన్ ప్రలోభ పెట్టచూస్తున్నదని మధ్యప్రాచ్య ప్రజలు భావించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

జాతీయవాదానికి రెండు ముఖ్య లక్ష్యాలు వున్నాయి ఒకటి సంపూర్ణ స్వాతంత్ర్యం; రెండు దేశ పురోభివృద్ధి. ఈ రెంటికి అవినాభావ సంబంధం వుంది. ఈసంబంధాన్నిగుర్తించి బ్రిటన్ వ్యవహరించక పోతే, ఇండోచైనాలో ఫ్రెంచివారికి ఏమి జరిగిందో అది మధ్యప్రాచ్యంలో బ్రిటిష్ వారికి కూడా జరుగవచ్చు ననిపిస్తున్నది.

బ్రిటన్‌లో ఎన్నికలకు ముందు ప్రాక్పశ్చిమ ఐరోపా రాజ్యాలమధ్య ఏర్పడి వున్న ప్రతిష్టంభనాన్ని తొలగించడానికి తాను ప్రభుత్వం ఏదో చేస్తుంది అని, తానువ్యక్తిగా స్టాలిన్‌ను కలుసుకోగలనని విన్‌స్టన్ చర్చిల్ ప్రకటించి వున్నారు. అయితే ఇప్పుడు ఈడెన్ పార్లమెంటులో ఇచ్చిన ఉపన్యాసంలో ఆ అనుసరించదలచుకొన్న కొత్తవిధానం ఏమిటో వెల్లడి కాలేదు. "తూర్పు పశ్చిమ రాజ్యాల మధ్య సంబంధాలన్నీ ఇప్పుడు తెగిపోయినట్లు కన్పిస్తున్నాయి" అని ఓ మూల అంటూ, అవి తిరిగి ఏర్పడేందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఏమి చేయదలచుకొన్నది ఇదమిత్థంగా, ఒక కొత్త మార్గాన్ని నిర్దేశించలేక పోవడం నిజంగా విచార్యం.

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం అందుకు ఒక మార్గం అనుకుంటే ఆ సమావేశం అన్నది అసలు జరగడానికి ఈడెన్ కొన్ని షరతులు విధించారు. చైనాకు ఆ సమావేశంలో ప్రాతినిధ్యం వుంటుందా, వుండదా అనే విషయాన్ని స్పష్టంగా తేల్చి చెప్పకుండా, మొగమాటవడి విషయాన్ని దాటవేసినట్లు దాటవేసారు. ఐరోపా ప్రాక్పశ్చిమ రాజ్యాల సమస్యలు రష్యా లేకుండా ఎట్లా పరిష్కారం కావో, అట్లాగే దూరప్రాచ్య సమస్యలు ఏవీ గూడా చైనాతో నిమిత్తం లేకుండా పరిష్కారం కావు. అట్టి విషయాన్ని తేలిగ్గా, "ఆ అగ్రరాజ్యాల సంఖ్య ఎంతఅయినా సరే, ఎజెండా పరిమితం అయివుంటే చాలు; చర్చలకు నేను దిగుతాను" అనడం ప్రపంచ శాంతికి దోహదం చేయడం కాదేమో ననిపించవలసి వస్తున్నది.

అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి పెద్ద ఎత్తు చర్చలు, పరస్పర దూషణము మార్గంకాదని అంతా అంగీకరించే విషయమే. పరిమితమైన అంశాలను గ్రహించి, చర్చలకు దిగి, పరిష్కారమార్గాలను అన్వేషించడం గూడా ఉచితమైన మార్గంగానే అంగీకరించవచ్చు. అయితే ఈపరిమితమైన అంశాలను నిర్ణయించడం అన్నది ఎట్లాగన్నదే పెద్దసమస్యగా ఏర్పడుతున్నది. క్రిందటి నారి పారిసులో అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల డిప్యూటీలు కొన్ని నెలలపాటు సమావేశమై గూడా చర్చనీయాంశాలు ఏవైవుండాలో తేల్చలేక పోయారు. ముఖ్యంగా అట్లాంటిక్ ఒప్పందాన్ని గూర్చిన తర్జనభర్జనలు అంతు లేని వైపోయినాయి. ఇక ముందు అయినా అందుకు భిన్నంగా వుంటుందని అనుకోడానికి సావకాశం ఎక్కడాకనపడటంలేదు. ఆయుధ సన్నాహనిమయమై గూడా ఇరువర్గాలమధ్య అభిప్రాయభేదాలు తీవ్రంగానే వున్నాయి. అట్టిసందర్భంలో ఇది మేము అనుసరించదలచుకొన్నమార్గము అని పూర్వం అనుసరించగా ఫలితం ఏమి కన్పించని ఒక మార్గాన్ని కొత్త మార్గంగా రూపించడమూడటం ఆశ్చర్యజనకమే అవుతున్నది.

ఐక్యరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి బి. ఎన్. రావు అగ్రరాజ్యాల మధ్య సామరస్యం సాధ్యంకావడానికి ఒక మార్గాన్ని సూచించి వున్నారు. అగ్రరాజ్యాలవారు సమావేశమై "నియుద్ధ" ప్రకటనను చేయడాన్నిగూర్చి ఆలోచించినట్లయితే అంతర్జాతీయ ప్రతిష్టంభనంకొంతనరకుతొలగిపోతుందని అయిన భావిస్తున్నారు. ఆ ప్రకటనమే గనుక జరిగినట్లయితే తక్కిన అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కృతాలు అవుతాయని గూడా ఆయన ఆశిస్తున్నారు. ఇది ఒక కొత్త పద్ధతి.

మౌంట్‌బాటన్ దౌత్యం (56)

ఆల్వారు మహారాజుకూ మౌంట్‌బాటన్‌కూ వాదం

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 7, జనవరి, 1948, బుధవారం:

భారతి సంస్థానాలమంత్రి పటేల్ వల్లభాయి పటేల్ అనుభవజ్ఞతను పొందినవాడై, మౌంట్‌బాటన్ నేను సంస్థానాధీశులను కలుసుకొని, మళ్ళీ ఒకసారి వారికి ముందుగతిని గూర్చి సలహాయిచ్చారు. ఈ సమావేశం పూర్వార్థ ఉత్తరార్థాలుగా జరిగింది. పూర్వార్థంలో ఆయన పెద్ద సంస్థానాధిపతులను కలుసుకొని, వారికి ఇవ్వవలసిన సలహా వారికి ఇచ్చారు. ఈ సభ జరపడానికి, ఈ సలహా యివ్వడానికి కారణం; ఈ సంస్థానాధీశులలో కొలాన్నిగురించిన వివేకం అంటూ పొడమూపకపోవడమే అని చెప్పకతప్పదు. భారతి ప్రభుత్వం వీరికి సంబంధించిన ఎన్ని హక్కులను హస్తగతం చేసుకొన్నా, పంక్రమానుగతిమైన కొన్ని మర్యాదలను పాటించడానికి అంగీకరించింది. వాటినన్నా జాగ్రత్తగా పరిరక్షించుకు నే ఏర్పాట్లు చేసుకుందామన్న జ్ఞానం వీరిలో అణుమాత్రం గూడా వున్నట్లు కన్పించడం లేదు. అందువల్ల మౌంట్‌బాటన్ ఈసమావేశంలో వీరికి ఉపదేశపూర్వకంగా, ఇట్టి హక్కులనైనా సంరక్షించుకు నేందుకు ఒకసంఘాన్ని ఏర్పాటు చేసుకోవలసిందని చెప్పారు.

ఈ సందర్భంలో కొద్దిగా చర్చలు జరిగాయి. అందులో ఆల్వారు మహారాజు ఒక్కడు మాత్రం ఎదురు తిరిగి మాట్లాడ్డానికి సాహసించాడు. కంఠం పెద్దదిచేసి, పొట్లాటకు దిగుతున్నట్టు మాట్లాడాడు. మేము సరకంలో పడిపోతామయ్యా బాబు అని నెత్తివినోరు పెట్టుకొని మొగుగుతున్న వారళ్ళకు, స్వర్గంలో ప్రమేయం ఏమివుంటుంది. స్వర్గంలో వుందుగుగాని రమ్మంటే మాత్రం వారు వస్తారా? అంటూ ఒకటి రెండు విసురులు ఎత్తిపొడుపుగా విసిరాడు. సంస్థానాధిపతులు, వారి బంధువులు, భారతి ప్రభుత్వోద్యోగాల్లో ప్రవేశించడంలోవున్న లాభాలను లాంఛనాలను గూర్చి మౌంట్‌బాటన్ మాట్లాడుతూ వుంటే, ఈ ఆల్వార్ రాజు ఇంకోసారి అడ్డంవచ్చి అందువల్ల ఏమున్నా ఒరుగుతుందంటారా? మీవన్ని సంస్థానాల శాఖ మంత్రి అయినప్పుడు, ఇకనీకు ఎందుకు కొగూడదు?' అంటూ మళ్ళీ పుల్ల విరిచాడు. దీనితో మౌంట్‌బాటన్‌కు మండుకువచ్చింది. "నేనిక్కడ ఉద్యోగాలను పంచిపెట్టడానికి కూర్చోలేదు. ఇప్పుడు వున్న పరిస్థితులలో ఎట్లా నడుచుకుంటే బాగుంటుందో చెబుతున్నాను. ఈ మాటలు ఆయన తీవ్రంగా అన్నారు. అయితే వి. పి. అంటే సంస్థానాధిపులకు గిట్టదనికాదు. ఇవ్వాళ్ల ప్రొద్దున్నే నేనొ సన్నివేశాన్ని దర్శించడం తటస్థించింది. బోపాలు మహారాజు వి. పి.ని గ్రుచ్చి కొగలించుకుంటూ వుండగా, వీరిద్దరు వాళ్ళకళ్లపడ్డారు. ఇట్లా ఒక మహారాజు, ఒక సామాన్యుణ్ణి గౌరవించడం ఎప్పుడు గాని జరిగిన విషయంకాదు. అది ఒక మహారాజు, మళ్ళీ మహారాజులను గౌరవించే పద్ధతిగా వుంటూవచ్చింది. అందు ఇదే తొలి ఆభాస.

ఉత్తరార్థం

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 10 జనవరి, 1949, శనివారం:

ఈ మధ్యాహ్నం ఆ సంస్థానాధీశుల సమావేశంలో ఉత్తరార్థం కొనసాగింది. ఇందులో పాల్గొన్న వాళ్లంతా సన్నికౌరు సంస్థానాధీశు లవడంవల్ల మౌంట్‌బాటన్ కెపాలియన్ కాలం నాడు జర్మన్ భూస్వాముల ఆయనతో ఎట్లా వ్యవహరించింద, ఎట్లా తమ సమస్యలను పరిష్కరించు కొన్నది వివరించి, ఆవిధంగా ఇప్పుడు వీరు ప్రవర్తిస్తే ఎంతో బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంలో మీరు కొంచెం ఉచితజ్ఞత్వాన్ని ప్రదర్శించాలి. కొంత సామోపాయాన్ని అనుసరించాలి అని ఉపదేశం చేసారు. ఇందులో చాలామందికి చరిత్రగాని, రాజకీయ సిద్ధాంతాలుగాని తెలియవు. ఏదో మహా జ్యోతిముందు నిలబడి బయటకు రాగా, కళ్లు చైర్లుకమ్మినట్లుగా వారి పరిస్థితి అంతా ప్రవర్తిల్లింది. కొంతమంది కళ్లుకూడా చిటికిందు కోవడం నా కళ్లతో నేను చూచాను. అయితేఇందులో కొంతమందికి ఇంగితం అన్నదివుంది. వారికి మాత్రం ఈ ఉపదేశంలో వున్న ఔచిత్యం గోచరించింది.

ఈ రోజురాత్రి మౌంట్‌బాటన్‌లు సంస్థానాధీశులకు విందు అంటూ ఒకటి ఏర్పాటుచేసారు. థోల్పూరు మహారాజా ఈ విందుకు హాజరుకావడం వారకు ఉదితి సంతోష హేతువైంది. ఎందుచేతనంటే జాతైలో ఈ మహారాజు నైఖరినూస్తే, ఇక మళ్లీ ఎప్పుడు ప్రభుత్వభవనంలో కాలు పెట్టే పద్ధతిలో వున్నట్లు కన్పించలేదు. ఆ పళంగా తన సంస్థానానికి పోయినన్నారు. ఆ ప్రకటనమే గనుక జరిగినట్లయితే తక్కిన అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కృతాలు అవుతాయని గూడా ఆయన ఆశిస్తున్నారు. ఇది ఒక కొత్త పద్ధతి.

మధ్య ప్రాచ్యంలో బ్రిటిష్ విధానం

పర్షియా, ఈజిప్టు సమస్యలపై ఈడెన్ షరతులు

లండన్, నవంబరు 19: పర్షియా నూనెలాభాల్లో న్యాయమయిన భాగం బ్రిటనుకు లభించటం, మాయిజ్ ప్రాంతంలో ఈజిప్టుదౌర్జన్యవాదుల దర్పాలను కట్టిపెట్టటంఅన్నవి బ్రిటన్‌తో పర్షియా, ఈజిప్టులకుగల వివాదాలను పరిష్కరించటానికి ప్రధాన మయిన షరతులని బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

బ్రిటిష్ మధ్యప్రాచ్య విధానాన్ని వివరిస్తూ ఆయన యీ కింది అంశాలను జల్లడించారు:

పర్షియా సమస్య పరిష్కారం కావటానికి మూడు అంశాలు ముఖ్యం. అవి: (1) నూనెపరిశ్రమను మళ్ళీ పూర్తిగా ప్రారంభమయితే తప్ప, పర్షియా ఆర్థికపరిస్థితి సవ్యంగా ఉండదు. (2) నూనెలాభాలను పర్షియన్లూ, ఆ సంపదలను అభివృద్ధిచేసేవారు న్యాయంగా పంచుకోవాలి. (3) పరిశ్రమ జాతీయం చేసినందుకు ఉభయత్రా అంగీకరించబడ్డ పరిహారాన్ని చెల్లించాలి. ఇందులో ఒక్కటికూడ మూసి జాతీయ కరణాన్ని ప్రతిఘటించటం లేదు.

మధ్యప్రాచ్య రక్షణకై సైన్య కేంద్రాన్ని స్థాపించటానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ టర్కీలు చేసిన ప్రతిపాదనలు తిరుకకొక, స్వేచ్ఛా ప్రపంచాని కంతటికీ ముఖ్యమైనవని మధ్యప్రాచ్య దేశాలు గుర్తించాలి. ఆ పథకంలో తమ జాతీయాశయాలు భంగపడతాయని కానీ, తమ భూభాగాల మీద విదేశీయప్రాబల్యం ఏర్పడుతుందని భయపడక్కర లేదు. వారి సమ్మతి లేకుండా వారి దేశాల్లో విదేశీ సేనల్ను నిలపటం జరగదు. ఈజిప్టును పశ్చిమ రాజ్యాలు కోరిన స్థావరాలు కూడా, ఈజిప్టు స్వయంగా బ్రిటనుకు ఇచ్చినదని ఇప్పటికిప్పుడే అరబ్ దేశాలు ఈ అంశాన్ని గుర్తిస్తున్నది. ఈజిప్టు కూడా గుర్తిస్తుందని ఆశిస్తున్నాను.

నామినేషన్లు

రాష్ట్రశాసన సభకు

రాజంపేట:—పి. పార్థసారథి కాం॥ కె. హనుమంతి రావునాయుడు, పి. పి. గురవయ్య [కృ. లో. ప్ర. ప్రా], సుత్తె వెంకటరామ నాయుడు, ఎం. రామచంద్రారెడ్డి [స్వ], పి. నరసింహారెడ్డి [కమ్యూ]

కడప: మునిసిపల్ చైర్మన్ పి. శేషయ్యచెట్టి (స్వ.)

జమ్మలమడుగు: టి. పుల్లారెడ్డి (కాం.); ప్రొద్దుటూరు—వేదాంతి లక్ష్మయ్య (జీవనిపార్టీ.)

కమలాపురం పబ్ తాలూకా: ఆర్. రామలింగారెడ్డి (కాం.) జి. గంగిరెడ్డి (స్వ.) బద్వేలు: బి. రామిరెడ్డి (కాం.)

కర్నూలు జిల్లా

నంద్యాల: శ్రీ బి. వి. సుబ్బారెడ్డి (కాం.) యం. వెంకటసుబ్బారెడ్డి (సో.) ఆడపాల రామస్వామినాయుడు (స్వ.) జె. సి. లక్ష్మయ్యనాయుడు. తోయిలకుంట్ల: గోపవరం రామిరెడ్డి (కాం.)

ప్రజాసభ

కర్నూలు శ్రీ యస్. వేంబు [కృషిక్]

బళ్లారి జిలా

బళ్లారి: [కా. శా] అబ్దుల్ అమీద్ [స్వ]

అన్నవస్త్రాల తోటుకు కాంగ్రెసే కారణం

బెజవాడలో శ్రీ కృపలానీ ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 20: అఖిలభారత కిసాన్ మజ్దూరు ప్రజాపార్టీ నాయకుడు ఆచార్య జె. బి. కృపలాని, గతరాత్రి యిచట గాంధీ హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ దేశంలో అహార దుర్భిక్షానికి, వస్త్ర కొటకానికి కాంగ్రెసే కారణమని ఆరోపించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెసు నాయకులు, గాంధీ సిద్ధాంతాలను ఆశయాలను పూర్తిగా విస్మరించారని యీ కాంగ్రెసు ప్రభుత్వాలే యింకో ఐదేండ్లు ఏరిపాలనాధికారంలో ఉంటే దేశవినాశం తప్పదని అన్నారు. ప్రజాపార్టీని అధికారంలోకి పంపితే గాంధీజీ కార్యక్రమాన్ని అమలు పరుస్తుందని హామీయిచ్చారు.

కృపలాని తమ ప్రసంగంలో యిలా అన్నారు.

"ప్రజలకు తగినంత ఆహారం లేకపోతే, పురుషులు తమ స్వేచ్ఛను, స్త్రీలు తమ నితిని తాకట్టుపెడతారు. బ్రిటిషువారు దేశంనుండి వైదొలగితే, రెండు పూటలా సుఖంగా భోజనం లభించగలదని ప్రజలు ఆశపడ్డారు. కాని స్వరాజ్యం వచ్చితరువాత పరిస్థితి అధ్వాన్నమైంది. మనకు ఆహారం చాలినంత దొరకడంలేదు. దొరికినా అది పరిశుద్ధమైన ఆహారంకాదు. మన యీ సమస్యలన్నీ సత్వరం పరిష్కారం గాకపోతే, హింసా ప్రపూరితమైన విప్లవం తప్పదు. ఈ విప్లవమే సంభవిస్తే, మన ప్రాణాలకు ఆపత్తిగాని, మనకు ప్రియతమైన మరిదేనికైనా గాని రక్షణ ఆంటూ ఉండదు."

పురపాలక సంఘ సన్మానపత్రి సమర్పణ అనంతరం కృపలాని మాట్లాడుతూ, ఎవరినీ అతిగా పొగడివద్దని సలహాయిచ్చారు.

తరువాతి మళ్లా కాంగ్రెసు పరిపాలనను విమర్శిస్తూ కృపలాని యిలా అన్నారు.

ఆహారం అందరికీ అతి ముఖ్యమైన పదార్థం. మనం ఆహారం కావాలని అడిగితే మనకు కావలసినంత ఆహారం మనం ఉత్పత్తి చేయడం లేదని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం కంట్రోలు క్రింద ఉన్న దుకాణాలలో చాలీచాలని రేషన్ మనకు యిస్తున్నారు. అయితే, బ్లాక్ మార్కెటులో పుష్కలంగా ఆహారం ఎలా లభిస్తుంది? ఇంగ్లండు గూడా తినకు కావలసినంత ఆహారం ఉత్పత్తి చేయడం లేదు. కాని రాజు మొదలూ జవాను వరకు అందరికీ సమానఆహారం సప్లయి చేస్తుంది. మన దేశంలో వీదివారు పస్తులుంటున్నారు. ధనికులు తెగతింటున్నారు.

పరి, మనం తగినంత ఆహార ఉత్పత్తి చేయాము. కాని రేషన్ షాపుల్లో మనకిచ్చే ధాన్యంలో రాళ్లు, ఊకె మొదలైన వెలావస్తున్నవి. ఈ ధాన్యం కొనేవారు ప్రభుత్వ ఏజెంట్లు లేదా వారి ఉద్యోగులు. ఈక్కడ ఏలాజరుగుతోంది? స్వరాజ్యం వచ్చితరువాత, ప్రకృతే యిలాంటిధాన్యం మనకిస్తోంది కొబోలు. మన మంత్రులు వర్తాలు కురవటం లేదని అంటున్నారు. ఆధునిక ఇంజనీరింగ్ శాస్త్రదృష్ట్యా యీ వాదం నిలవకపోయినా, అది నిజమేనని ఒప్పుకుందాం కాని స్వరాజ్యం వచ్చితరువాత భగవంతుడు గూడా వెట్టివాడై నట్లున్నాడు.

ఆహార కొరతికు మన మంత్రులు యింకో కారణం గూడా చెబుతున్నారు. అది దేశంలో పిల్లలు ఎన్నో మంది పుడుతున్నారని.

ఈ కారణం మరీ వింతగా వుంది. పందదార కొరతికు పిల్లలే కారణమని ఆహార మంత్రి అన్నారు. స్వరాజ్యం వచ్చిం తరువాతి మన పిల్లలు తల్లిపాలు మాని, అదేపనిగా పందదార తిరుగుతుండవచ్చు. మంత్రిగారు చెప్పిందాన్ని బట్టి, పిల్లలుగూడా ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని తేటపడుతుంది. ఇక వస్త్రం విషయం మాడండి కొంతకాలం క్రిందవరకూ థోవతులు జతి 5/-కు, లుంజెవి. ఇప్పుడు జతి 30/-ల అమ్ముతున్నారు. ఉత్పత్తి చేయండి లేదా నాశనమవుతుండి అని మన మంత్రులంటున్నారు. మనం ఉత్పత్తి చేస్తున్నాం నాశనమవుతున్నాం.

"పూర్వంనుంచీ కాంగ్రెసులో ఉన్నవారెవరూ యిప్పుడు సహకారంతో లేరు. ఊరూ పేరు తెలియని వారంతా ఆయన దగ్గర చేరారు. ఆయనకు బలం చేకూర్చడానికి తమక్కడ చేరామని చెబుతున్నారు. దుర్బలులెవరూ బలం చేకూర్చలేరు."

గాంధీజీ పండితేశం విస్మరింపబడుతుందని చెబుతూ, ఏపార్టీ మిమ్మల్ని నైతికంగా, భౌతికంగా పైకి తేలదో ఆ పార్టీకి ఓటు చేయండని, కాంగ్రెసుకు ఓటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తను చెప్పినదంతా వచ్చివట్లయితే ప్రజాపార్టీకి ఓటు యివ్వండని అన్నారు.

డా॥ చలపతిరావుగారి వందనాలతో సభ ముగిసింది.

గుంటూరుకు కృపాలనీ రాక

విజయవాడ నుంచి ఆచార్య కృపాలనీగారు ప్రకాశంగారితో కలసి యిక్కడకు చేరి పుదుగుం వచ్చారు. డైవసీ పద్ధ పిరికి నడింపల్లి నరసింహారావుగారు, ప్రజాపార్టీ అభ్యర్థులు సేవకులు ఘనమైన స్వాగతమిచ్చారు.

టి సేవించిన తదనంతరం కృపాలనీగారు నరసరావుపేటకు కారులో వెళ్లారు. అక్కడి నుండి చిలకలూరిపేట వగైరా గ్రామాలలో పర్యటించి సాయంకాలానికి యిక్కడకు తిరిగి వస్తారు.

ఆంధ్రదేశంలో ప్రజాపార్టీ పట్ల ప్రజాభిమానం ఎలా వున్నదని అడుగగా, కృపాలనీ గారు చిరునవ్వుతో "పట్టుబీడిని ఆంధ్రనాయకుడు ప్రకాశంగారు నన్ను అనుసరించటమే కాక తాము వెళ్ళిన ప్రతిచోటా కాంగ్రెసును తరిమి వేస్తున్నారని" సమాధానం యిచ్చారు.

ఇక్కడ కాంగ్రెసు ఎన్ని కల ప్రచారం చేసే వుద్దేశంలో కిద్వాయ్ గారిక్కడకు రాబోతున్నారని చెప్పగా "ఏముఖం పెట్టుకొని?" అని కృపాలనీ గారు అన్నారు. స్వ. వి.

కాళేశ్వరావుగారు ప్రజాపార్టీలో చేరరు

విజయవాడ, నవంబర్ 20: ఏ పరిస్థితుల్లోనూ ప్రజాపార్టీలో చేరనితాను స్థాపించిన "ఆంధ్ర ఫ్రంటు" కే అంటి పెట్టుకొని ఉంటానని, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈ 19-వ తేదీ ఆంధ్ర పత్రికలో వెలువడినవార్తకు సమాధానంగా తెలుపుతున్నారు. "డి. శేషాద్రిశాస్త్రిగారు, తిదితర మిత్రులు ప్రకాశంగారితో మాట్లాడిన మాట నిజమేగాని, అయితే డా॥ చలపతి రావుగారి స్థానానే నన్ను అభ్యర్థిగా పెడితే ప్రజాపార్టీలో చేరతానని వారు ప్రకాశంగారితో చెప్పలేదు. ప్రకాశంగారు అలాంటిమాటనయేమీ చేయలేదు. స్థానికపరిస్థితులను వివరించిన మీదట, శాంతా॥ చలపతి రావుగారిని పోటికి పెటకుండా ఉంటే మంచిదనిమాత్రం శేషాద్రి శాస్త్రి మున్నగు మిత్రులు ప్రకాశంగారికి సూచించారు" అని కాళేశ్వరరావు గారు తెలుపుతున్నారు.

అసీఫాబాదులో కాంగ్రెసుకు విజయం

హైదరాబాదు, నవంబరు 19: అసీఫాబాదు రిజర్వు స్థానంనుంచి శాసనసభకు నిలువదలచుకొన్న కాళీరాం జమేరాలా (కాంగ్రెసు) కూడ పోటీలేకుండా ఎన్నికైనారు.

శాసనసభలోపర్గి జనరల్ స్థానానికి అర్జీ పెట్టుకొన్న పాజహాన్ బీగమూ, కొమారెడ్డి రిజర్వుస్థానానికి అర్జీ పెట్టుకొన్న రామరావుగారూకూడా పోటీ లేకుండా ఎన్నికైనారు.

కొడంగల్ రిజర్వుస్థానానికి పోటీ లేకుండా ఎన్నికైన వీరాస్వామిగారు కూడ కాంగ్రెసు అభ్యర్థేనని రూఢిగా తెలిసింది.

నిన్నటిదినం పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటించిన పి. రామస్వామి (కాంగ్రెసు) గారికి పోటీ ఉన్నట్లే దరిమిలాను తెలియవచ్చింది. ప్రేమకుమార్ అనే స్వతంత్ర అభ్యర్థి ఆయనకు పోటీ నిలుస్తున్నాడట.

శ్రీ యం. భక్తవత్సలం నామినేషను

మదరాసు, నవంబరు 20: పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలం గారు యీ దినం తిరువళ్లూరు రివిన్యూ డివిజనల్ ఆఫీసువద్ద రాష్ట్ర అసెంబ్లీకి పార్నేరి నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా తమ నామినేషను పత్రమును దాఖలుచేశారు.

నగరంలో నామినేషన్లు

మదరాసు, నవంబరు 20: మదరాసు కలెక్టరువద్ద యీ క్రింది వారు తమ నామినేషనులు యీవారళ దాఖలు చేశారు.

చాకలిపేట:—శ్రీ యస్. జీవరత్నం [స్వ] శ్రీ యం, సీతారామ నాయుడు [ప్రజాపార్టీ] శ్రీ పి. జీవానందం [కమ్యూనిస్టు పార్టీ] శ్రీ సి. దొరస్వామినాయుడు [స్వ] శ్రీ గుంటూరు నరసింహారావు [కాం॥] శ్రీ ఆర్. రాజారాం [శ్రీ].

మద్రాసు పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థులుగా టి. టి. కృష్ణమాచారి, ఎస్. మంజుభాషిణిగార్లు యీ 20 న కొర్పొరేషన్ కమిషనరుగారికి తమ నామినేషనులు దాఖలుచేశారు.

శ్రీ యం. సి. లక్ష్మణపిళ్లై (షె. జా.) పార్నేరి - ఏ కౌంబరు మొదలయ్యారు తిరువళ్లూరు జనరల్ అసెంబ్లీనలం తిరువళ్లూరు (షె. జా.)

తిరువళ్లూరు నియోజకవర్గానికి పొక్కలింగ మొదలయ్యారు, వాగరత్నంగార్లు కూడా ప్రత్యేక్షాయ అభ్యర్థులుగా నామినేషన్లను దాఖలు చేసియున్నారు.

ఆంధ్ర జిల్లాలవారు నాయకులు

(1 వ పేజీ తరువాయి)

అంగం సంకటపు (స్వతంత్రులు) శ్రీ సుందరాచార్యుల సుందరేశులు (కమ్యూ.)

దరి. (శ) కర్రిపాటి (బహుజన్యా (కాం) చల్లపల్లి రాజా (స్వ) శ్రీ సుంకర రామలింగయ్య (కమ్యూ.) (శ) శ్రీ సుంటూరు బాపయ్య.

పెడమానాడు: శ్రీ సుబ్బి శ్రీ (కాం), శ్రీ తిమ్మన పోతిరాజు (కమ్యూ).

గుంటూరు జిల్లా

రేపల్లె: శ్రీ కె. చంద్రమౌళి (కాం) అమృతలూరు: శ్రీ వేలు పోలు సీతారామయ్య (కాం) తెనాలి: శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (కాం)

నెల్లూరుజిల్లా

కనిగిరి: శ్రీ ఊలవ వెంకటేశ్వర్రావు (సో)

దర్శి: శ్రీ మల్లెల జార్జి (స్వ)

కందుకూరు: (షె) కమ్మనూరి చిన నరసింహం (సో).

ఉదయగిరి: గౌ॥ జెడ్పాటి గోపాలరెడ్డి [కాం] 20 వ తేదీ మధ్యాహ్నం కావలిలో డిప్యూటీ కలెక్టరుగారి యెదుట నామినేషన్లు దాఖలుచేశారు. మద్రాసునుంచి ఓటర్లుగా పర్మిషీకెల్ తెచ్చారు. మొత్తం 5 నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు.

గోపాలరెడ్డిగారి ప్రత్యర్థి ఒ. వి. రామయ్యచౌదరి [ప్రజాపార్టీ].

కావలి: శ్రీ రేబాల దశరథరామరెడ్డి [కాం] బత్తిన రామకృష్ణారెడ్డి [ప్రజాపార్టీ] కొవ్వూరు: శ్రీ బసవరెడ్డి శంకరరెడ్డి [కమ్యూ] కోటంరెడ్డి వీరారెడ్డి [స్వ] జొన్నాదులకోటయ్య [కమ్యూ].

చిత్తూరు జిల్లా

పలమనేరు: శ్రీ సంపంగి రామయ్య (స్వ.) చంద్రగిరి-శ్రీ సి. ఇ. రామస్వామి (స్వ) తిరుత్తని-శ్రీ కె. పి. వెంకటరాజు ([ప్రజాపార్టీ) ఇ. ఎస్. త్యాగరాజ మొదలియార్ (స్వ) శ్రీ దొరైకణ్ణు (హరిజన షె.) శ్రీ గోవిందస్వామి (షె. కా) ఇ. సుబ్రమణ్యం (స్వ) గట్టు- టి. ఎస్. వెంకట సుబ్బారెడ్డి ([ప్రజాపార్టీ) సి. రామిరెడ్డి (స్వ) పుంగనూరు-పి. లక్ష్మీపతి.

కర్నూలు జిల్లా

శ్రీ నాయకంటి శంకరరెడ్డి (కాం) శ్రీ కె. వెంకటరెడ్డి (స్వ) శ్రీ యస్. శంకరయ్య (స్వ) శ్రీ యస్. నాగప్ప (ప్రజాపార్టీ) శ్రీ ఎం. హుసేనప్ప (కృషిక్ మజదూర్ లోక్) నంది కొట్కూరు- శ్రీ మద్దూరు వెంకట సుబ్బయ్య (కాం) దోన్-శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (కాం.)

కడప జిల్లా

శ్రీ పి. పార్థసారథి (కాం.) కె. హనుమంతినాయుడు ([ప్రజాపార్టీ) పి. గురవయ్య ([ప్రజాపార్టీ) జి. వెంకట్రామనాయుడు, (స్వ.) యస్. రామచంద్రారెడ్డి (స్వ.) పి. నరసింహారెడ్డి (కమ్యూ.) బై. పెంచలయ్య (షె. కా.)

ప్రొద్దుటూరు శ్రీ పాణ్యం ఎర్రమునిరెడ్డి ([ప్రజాపార్టీ) కె. బాలనారాయణరెడ్డి (కాం.) చంద్రా ఓబులరెడ

కాంగ్రెసు ప్రచార ఫిల్ముల ప్రదర్శనం

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సన్నాహం

విజయవాడ, నవంబరు 17: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఇన్‌చార్జి ఉద్యోగి యస్. వి. యస్. ప్రసాద్ రావుగారిలా తెలుపుతున్నారు:

కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భమున, ఆంధ్రదేశమందన్ని తావులలో రెండు ప్రచారఫిల్ముల ప్రదర్శనములకు సన్నాహాలు జరుగుతున్నవి. ఈ రెండు ఫిల్ముల్లలో మొదటిది. కాంగ్రెసు సాధించిన పనులను చూపెట్టుతుంది. రెండవది. కాంగ్రెసు అధ్యక్షులైన పండిట్ నెహ్రూ సందేశానికి సంబంధించినది. ఆయా జిల్లాల కాంగ్రెసు సంఘాలు, సినిమా హాలుల యజమానులు, త్వరలో యీ కార్యాలయానికి వ్రాసి తెలుసుకొని, యీ ఫిల్ముల ప్రదర్శనకు యేర్పాటు చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ సందేశం రికార్డు చేయబడిన గ్రామఫోను రికార్డులుగూడా తెప్పిస్తున్నారు. యీ రికార్డులో సందేశము ఒక ప్రక్క ఇంగ్లీషులోనూ, మరోప్రక్క హిందీలోనూ ఉంటుంది. వివిధ ప్రాంతాలలోని కాంగ్రెసు అభ్యర్థులు త్వరలో యీ కార్యాలయాధికారులను కలుసుకొని ఎన్నికల ప్రచారం కట్టుదిట్టంగా సాగేటు చూడాలని విన్నవిస్తున్నారు.

రంగుల సినిమా స్లైడులు గూడా సిద్ధంగా ఉన్నాయి. తమకు ఎన్నెన్ని స్లైడులు కావాలో, ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాలు మా కార్యాలయానికి తెలుప వలెను.

యావద్భారతానికీ ప్రాతినిధ్యం వహించేది కాంగ్రెసుసంస్థ ఒక్కటే

చిత్తూరుజిల్లాలో సంజీవరెడ్డిగారి ప్రచారం

చిత్తూరు, నవంబరు 17: "ఎన్నికల కోసం ఎన్నో పార్టీలు పుట్టాయి. కానీ యావద్భారతానికీ ప్రాతినిధ్యం వహించగల సంస్థ కాంగ్రెసు ఒక్కటీ. మహాత్తర త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టింది కాంగ్రెసు. దేశవిభజనను, కాందిశీకుల సమస్య భూకంపాలు వంటి గడ్డు సమస్యలు ఎన్నో ఎదురైనా, దేశస్వాతంత్ర్యాన్ని పటిష్టం చేస్తూ, ఏమూలా ఆకలి చావు లేకుండా దేశ పరిపాలన కొనసాగించుకొంటూ వచ్చింది కాంగ్రెసు. రాబోయే రోజుల్లో దేశ సౌభాగ్యానికీ, దేశ ప్రజల జీవితాభ్యున్నతికీ ఎన్నో పథకాలను కాంగ్రెసు తయారు చేసుకొని వున్నది. ఈ ఆశయంతో మరి ఏ పార్టీ కానీ యింత చక్కటి ప్రణాళికలు తయారు చేసి వుండలేదు. ఈలాటి పరిస్థితులలో దేశంలోకరువుకాటకాలు కాంగ్రెసు మూలంగా వచ్చాయనికొందరు ప్రచారం చేయటం పొరపాటు. ఈ మాదిరి కాటకాలు మన దేశంలో ఎల్లప్పుడూ వుంటూనే వున్నాయి. ప్రజలు ఓపికతో ఉంటే వారికివచ్చిన ప్రతి కష్టాన్ని కాంగ్రెసు తీరుస్తుంది. ఆ సంస్థకే మీరంతా ఓట్లు యివ్వండి" అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు నిన్న సాయంత్రం గురప్పసత్రం గ్రామంలో చెంగల్రాయ నాయుడుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో వుద్బోధించారు.

కాంగ్రెసుకే ఓటిచ్చి యతోధిక సహకార్యాలను పొంద వలసిందిగా చెంగల్రాయ నాయుడుగారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రామాచారిగారు కాంగ్రెసుగీతాలు పాడారు.

ఉగ్రాణం పల్లెలో ఎం. ఎల్. ఎ. వరదాచార్యులుగారి అధ్యక్షతను నిన్న జరిగిన మరొక ప్రచార సభలో కూడా సంజీవ రెడ్డిగారు ప్రసంగించారు. సభలో ప్రతిపక్షీయులు చెందిన వారడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానాలు యిచ్చారు.

ఈ జిల్లాలో ప్రచారం ముగించుకొని రెడ్డిగారు నిన్న రాత్రి 10 గం.కు మద్రాసు వెళ్లారు. (స్వ. వి.)

ఆంధ్ర మహాసభ ఎన్నికల ప్రణాళిక

గుంటూరు, నవంబరు 17: లోగడ 1949 జనవరిలోనూ, యి 'వల స్వామి సీతారాంగారి వుద్యమం వల్లనూ ఆంధ్ర రాష్ట్రం రావాలంటే అంగుళం అంగుళే పూనుకోవటం కంటే గత్యంతరం లేదనే అభిప్రాయానికి వచ్చిన ఆంధ్ర మహాసభవారు, ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్యను ఆధారంగా చేసుకొని రాబోయే యెన్నికలలో తమ తరఫున కొంతిమంది అభ్యర్థులను నిలబెట్టు నిశ్చయించారు.

ఆంధ్ర మహాసభ ఎన్నికల సంఘం వారు నేకెక్కడ వుపాధ్యక్షుడు పి. వి. కృష్ణయ్యచౌదరిగారి అధ్యక్షతను సమావేశమై పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు పోటీచేసే తమ అభ్యర్థులను కొందరిని నిర్ణయించారు. ఎన్నికల ప్రణాళికలో చేర్చవలసిన అంశాలను గూర్చి తీవ్రంగా చర్చించి, తదనుగుణంగా ఒక ప్రణాళికను తయారు చేశారు.

అఖిల భారత కాంగ్రెసు సంఘానికి అనుబంధ శాఖఅయిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసువారు మూలసంస్థ ఆదేశాలకే సర్వథా శిరసావహించి వుండవలసి వున్నది. ఆ కారణంగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసువారు రాష్ట్ర నిర్మాణ సమస్య విషయంలో పట్టుదల వహించలేదు. కాబట్టి ఒకింత జాగుచేసైనా ఆంధ్ర మహాసభ ఎన్నికల రంగంలోకి దిగి ఆంధ్రరాష్ట్ర సాధనకు తీవ్రకృషి చేయ నిశ్చయించింది. ఈ సమస్యయే ప్రాతిపదికగా చేసి చిన్న మంత్రిగానే కొద్దిమంది అభ్యర్థులను నిలబెట్టుతారు. మహాసభ నిలబెట్టే అభ్యర్థులు శాసన సభ లోపలనూ, బయటాకూడా ఆంధ్రరాష్ట్ర పోరాటం సాగించాలి. ఎప్పటికప్పుడు మహాసభవారు జారీచేసే పుత్తరువుల ననుసరించి ఆదరించటమూ సంసిద్ధులై వుండాలి. పార్లమెంటరీ కార్యక్రమాల ద్వారా ఆంధ్ర రాష్ట్రం సిద్ధించకపోతే, యీ అభ్యర్థులు మహాసభవారు ఆరంభించగల ప్రత్యక్ష చర్యలో పాత్ర నిర్వహించాలి.

మద్రాసు నగర సమస్య మొదలైన వాటి విషయంలో మహాసభ అభిప్రాయాలు యివి :-

శ్రీ. వి. పి. రిపోర్టును మహాసభ ఆమోదిస్తుంది. ఆంధ్ర రాష్ట్రానికి మద్రాసే ముఖ్య పట్టణం కావాలని కోరటం లేదు. కానీ, పలు భాషలు వాడుకలోనున్న మద్రాసు పట్టణాన్ని పరిసరాలను కలిపి, ఫెడ్లీ మాదిరిగా ఒక ప్రత్యేక రాష్ట్రం చేయటం అవసరమని వీరు భావిస్తున్నారు. అలా జరుగక తమిళులు కొనసాగుతూనే మద్రాసు మద్రాసేనని వాదించ పూనుకొంటే, వీరు మద్రాసుపై తమ హక్కులను నివేదించక మానరు; మద్రాసు ఏ ఒక్క భాషా ప్రాంతానికి చెందిపోకుండా చేయటానికి ఆంధ్రులు పోరాడి తీరుతారు.

రాయలసీమ విషయంలో మహాసభవారు శ్రీబాగ్ ఒప్పందాన్ని మద్దతు చేస్తారు. రాయలసీమకు పురుకరించే కృష్ణా పెన్నా నదుల ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఆపాదింపచేయటానికి మహాసభ కృషి చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రయోజనాన్ని, రాయలసీమ కోస్తా మనిషెప్పి, అంధ్రేతర ప్రాంతాలవారికి అందచేయాలని చూచే వికృతినైనా సరే, వీరు ప్రతిఘటిస్తారు.

ఆంధ్రదేశంలో మూడు మిసలు జిల్లాలువున్నాయి. వీటివుండి కారణంగా ఆంధ్రదేశమంతటా కొరలసిన ఆహారధాన్యాలు అందినమీదటయినా కొమిగిలితే అప్పుడే ఆంధ్ర దేశంలో పండినపంట పైజిల్లాలకు పోసియాట మనేది ఆంధ్రమహాసభవారి అభిమతం.

తెలుగుప్రాంతాన్ని అంతా ఒకటిగా చేసి, యీ ప్రాంతంలో ఆహారధాన్యాల రవాణా స్వేచ్ఛగా జరగాలియాలి.

ఆంధ్రరాష్ట్రం అవతరించేవరకైనా రేపటి ఎన్నికలలో గెలిచే అభ్యర్థులు తమతమపార్టీ విధులు విస్మరించి సమైక్యమై, సెపిద్దాంతాలనుసరించి సంఘటితి కృషిసలుపాలని మహాసభ ఆకాంక్షిస్తున్నది.

ఒక్క ఆంధ్రరాష్ట్ర సమస్య విషయంలో తప్ప మిగిలిన అన్ని విషయాలలోనూ వీరు కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికనే ఆమోదిస్తున్నారు. (స్వ. వి.)



"పంచుకున్న ప్రజాధనము పరిశీలించి ఓటివ్వండి"

కళావెంకట్రావుగారి విజ్ఞప్తి

రాజమండ్రి, నవంబరు 17: "పర పరిపాలనా దాస్యమనుండి దేశాన్ని విముక్తం చేస్తాము; ఓటివ్వండి" అని 1916 ఎన్నికలలో మీ వద్దకు వచ్చి అర్థించాము. అలాగే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టాము. స్వతంత్ర భారతి దేశాభ్యుదయానికి కంకణం కట్టుకొన్నాము. ఓటివ్వండి అని యిప్పుడు మళ్ళీ మీ వద్దకు వస్తున్నాము. ఈ అభ్యుదయాన్ని ఎలా సాధించదలచామో మేము తయారు చేసిన సంవత్సర ప్రణాళిక సుస్పష్టం చేస్తూనే ఉన్నది. పేరాలు రసుల్లా ల్పంలేదు. గారడి ఇంద్రజాల మేమీ లేదు. మీరు మమ్మల్ని మళ్ళీ అధికారంలోకి పంపిస్తే యీ ప్రణాళిక అమలుజరిపి, ప్రజలకు సుఖభాగ్యాలు సమకూరుస్తాం" అని మద్రాసు ఆరోగ్యశాఖామంత్రి గౌ॥ కళా వంకట్రావుగారు, నిన్న యిచ్చిన కలప వర్తకసంఘ యాజమాన్యాన జరిగిన సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

కళా వంకట్రావుగారు నిన్న ఉదయం మెయిలులో యిచటికి వచ్చారు.

శాసనసభకు రాజమండ్రి నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి డా॥ కె. యల్. నరసింహారావు, తూర్పు గోదావరిజిల్లాబోర్డు అధ్యక్షుడు మారిన నరసన్న, దేవతి రామమోహనరావు మొదలయిన ప్రముఖులు, విశ్రాంతిపురం శానిటోరియందర్శించారు. నూపురం టెంటులు డా॥ కోషి, వారికి స్వాగతమిచ్చి పుష్పమాలలు వేశారు. ఆర్. డి. ఒ. మొదలయిన ఉద్యోగులుగూడా స్వేచ్ఛకనువచ్చారు.

గోదావరి కలప వర్తక సంఘము అధ్యక్షులు గొందేశి అప్పలరెడ్డిగారు, మంత్రిగారిని ఆహ్వానించి కలపడిపోల వద్దకు తీసుకునివెళ్ళి సన్మానపత్రం సమర్పించారు. ఆ సంఘమువారు నడుపుచున్న ఉచిత హోమియోపతిక్ వైద్యశాలకు, సంఘము ఆఫీసుకు భవనం కట్టుటకు ఒక వేయిగజముల స్థలం మంజూరు చేయించవలసినదిగా కలప వర్తక సంఘ అధ్యక్షులు అర్థించారు. తిప్పక సహాయము చేయగలమని మంత్రిగారన్నారు.

సాయంత్రం 8 గంటలకు తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో రాజమండ్రి తాలూకా గీతగీయు సంఘం వారి సమావేశానికి వెంకట్రావుగారు రాగా, సంఘం తరఫున కుడుపూడి ముత్యాలంగారు సన్మానపత్రం సమర్పించారు.

అందు వృత్తి పడిపోయిన యీ సంఘీయులకు తీపికల్లుగీసి చెల్లము చేసుకొనుటకు అనుమతి యిప్పించమనీ, యీ సంఘ బాల-బాలికలకు విద్యార్థి వేతనములకుగాను 5 లక్షల రూపాయలు మంజూరు చేయించమనీ, బంజరు భూములను యీ సంఘీయులకు దరఖాస్తుమీద గ్రాంటు చేయించమనీ, కోరారు. గౌ. మంత్రిగారు సమాధానమిస్తూ తీపికల్లు చెల్లముచేయుటకే విని యోగించాలనీ, ఆ పని సహకార సంఘములద్వారా జరగాలనీ, కనుక సహకార సంఘములుగా ఏర్పడి ప్రతి పభ్యుడూ ఇన్ని చెట్లు గీతకు తీస్కొని వాటిమీద ఇంతి చెల్లము తయారుచేసి, సంఘమువకు లెక్కచూపించి అమ్ముకోవాలనీ, చెప్పారు. ఆ నిర్ణీత ప్రమాణమునకు చెల్లము ఉత్పత్తిలేగితే, ఆ తెగ్గదలసర్కు వంటసారాకు పోయి పట్లు ఎంచుకోబడుతుందని కూడా హెచ్చరించారు. యీ విషయము ఆలోచనలో ఉన్నదనీ, కొద్దిరోజులలో ఉత్తర్వులు రాగలవనీ, చెప్పారు. విద్యార్థి వేతనములక్రింద ఇప్పటికే 2½ లక్షల రూపాయిలు ఖర్చు పెడుతున్నామనీ, మరొక రు. 2 లక్షలు మార్చిలోగా ఖర్చు పెట్టదలచామనీ, అంతకుమించి యిచ్చుటకు సాధ్యముకాదనీ అన్నారు. బంజరు భూముల విషయములో యిదివరలో యీ సంఘీయులు కొందరు దరఖాస్తు చేసి - భూములను పొందివున్నారనీ, యిప్పుడూ కావలసినవారు దరఖాస్తు చేసుకుంటే సావధానముగా ఆలోచించబడునని తెలియపరచారు.

శ్రీ వెంకట సుందరేశ్వరరావు (డిస్ట్రిక్టుబోర్డుమెంబరు,) శ్రీ కాపూరి పట్టాభిరామయ్య, శ్రీ కుడుపూడి ముత్యాలంగార్లు తమ సంఘమువారంతా కాంగ్రెసు అభ్యర్థికే బలపర్చి ఓట్లిచ్చి గెలిపిస్తామనీ, ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి గెలుచుట తథ్యమనీ చెప్పారు. వందనములతో సభ ముగిసింది.

పిమ్మట రాజమండ్రి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్‌లో వైస్ ఛయిర్మన్ శ్రీ అప్పన రంగారావు, డైరక్టర్లు కొల్లి అప్పలస్వామి, దేవతి రామమోహనరావు, నూకిడి అప్పారావుగార్లతో టేనీరు సేవించి, ఆజాద్ హిందీ ఫౌజులో సేతాజీ సర్దారుగా పనిచేసిన, కర్నల్ డి. యస్. రాజుగారి నర్సింగుహోమును సందర్శించి, వారిచ్చిన ఉపాహారములు స్వీకరించి, గవర్నేశ్వరమునకు వెళ్లారు.

ఉత్తరప్రదేశ్‌లో 25 స్థానాలకు రంగాపార్టీవారి పోటీ

గుంటూరు, నవంబరు 16: ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ స్థానాలలో 25స్థానాలకు తమ పార్టీవారు పోటీ చేస్తున్నట్లు వార్తలు అందినవని ఎన్. జి. రంగా గారు అనంతపురం నికివెళ్లిపోయూ ఆంధ్ర పత్రిక విలేకరితో చెప్పారు.

"పంచుకున్న ప్రజాధనము పరిశీలించి ఓటివ్వండి"

కళావెంకట్రావుగారి విజ్ఞప్తి

రాజమండ్రి, నవంబరు 17: "పర పరిపాలనా దాస్యమనుండి దేశాన్ని విముక్తం చేస్తాము; ఓటివ్వండి" అని 1916 ఎన్నికలలో మీ వద్దకు వచ్చి అర్థించాము. అలాగే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టాము. స్వతంత్ర భారతి దేశాభ్యుదయానికి కంకణం కట్టుకొన్నాము. ఓటివ్వండి అని యిప్పుడు మళ్ళీ మీ వద్దకు వస్తున్నాము. ఈ అభ్యుదయాన్ని ఎలా సాధించదలచామో మేము తయారు చేసిన సంవత్సర ప్రణాళిక సుస్పష్టం చేస్తూనే ఉన్నది. పేరాలు రసుల్లా ల్పంలేదు. గారడి ఇంద్రజాల మేమీ లేదు. మీరు మమ్మల్ని మళ్ళీ అధికారంలోకి పంపిస్తే యీ ప్రణాళిక అమలుజరిపి, ప్రజలకు సుఖభాగ్యాలు సమకూరుస్తాం" అని మద్రాసు ఆరోగ్యశాఖామంత్రి గౌ॥ కళా వంకట్రావుగారు, నిన్న యిచ్చిన కలప వర్తకసంఘ యాజమాన్యాన జరిగిన సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

కళా వంకట్రావుగారు నిన్న ఉదయం మెయిలులో యిచటికి వచ్చారు.

శాసనసభకు రాజమండ్రి నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసి డా॥ కె. యల్. నరసింహారావు, తూర్పు గోదావరిజిల్లాబోర్డు అధ్యక్షుడు మారిన నరసన్న, దేవతి రామమోహనరావు మొదలయిన ప్రముఖులు, విశ్రాంతిపురం శానిటోరియందర్శించారు. నూపురం టెంటులు డా॥ కోషి, వారికి స్వాగతమిచ్చి పుష్పమాలలు వేశారు. ఆర్. డి. ఒ. మొదలయిన ఉద్యోగులుగూడా స్వేచ్ఛకనువచ్చారు.

గోదావరి కలప వర్తక సంఘము అధ్యక్షులు గొందేశి అప్పలరెడ్డిగారు, మంత్రిగారిని ఆహ్వానించి కలపడిపోల వద్దకు తీసుకునివెళ్ళి సన్మానపత్రం సమర్పించారు. ఆ సంఘమువారు నడుపుచున్న ఉచిత హోమియోపతిక్ వైద్యశాలకు, సంఘము ఆఫీసుకు భవనం కట్టుటకు ఒక వేయిగజముల స్థలం మంజూరు చేయించవలసినదిగా కలప వర్తక సంఘ అధ్యక్షులు అర్థించారు. తిప్పక సహాయము చేయగలమని మంత్రిగారన్నారు.

సాయంత్రం 8 గంటలకు తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో రాజమండ్రి తాలూకా గీతగీయు సంఘం వారి సమావేశానికి వెంకట్రావుగారు రాగా, సంఘం తరఫున కుడుపూడి ముత్యాలంగారు సన్మానపత్రం సమర్పించారు.

అందు వృత్తి పడిపోయిన యీ సంఘీయులకు తీపికల్లుగీసి చెల్లము చేసుకొనుటకు అనుమతి యిప్పించమనీ, యీ సంఘ బాల-బాలికలకు విద్యార్థి వేతనములకుగాను 5 లక్షల రూపాయలు మంజూరు చేయించమనీ, బంజరు భూములను యీ సంఘీయులకు దరఖాస్తుమీద గ్రాంటు చేయించమనీ, కోరారు. గౌ. మంత్రిగారు సమాధానమిస్తూ తీపికల్లు చెల్లముచేయుటకే విని యోగించాలనీ, ఆ పని సహకార సంఘములద్వారా జరగాలనీ, కనుక సహకార సంఘములుగా ఏర్పడి ప్రతి పభ్యుడూ ఇన్ని చెట్లు గీతకు తీస్కొని వాటిమీద ఇంతి చెల్లము తయారుచేసి, సంఘమువకు లెక్కచూపించి అమ్ముకోవాలనీ, చెప్పారు. ఆ నిర్ణీత ప్రమాణమునకు చెల్లము ఉత్పత్తిలేగితే, ఆ తెగ్గదలసర్కు వంటసారాకు పోయి పట్లు ఎంచుకోబడుతుందని కూడా హెచ్చరించారు. యీ విషయము ఆలోచనలో ఉన్నదనీ, కొద్దిరోజులలో ఉత్తర్వులు రాగలవనీ, చెప్పారు. విద్యార్థి వేతనములక్రింద ఇప్పటికే 2½ లక్షల రూపాయిలు ఖర్చు పెడుతున్నామనీ, మరొక రు. 2 లక్షలు మార్చిలోగా ఖర్చు పెట్టదలచామనీ, అంతకుమించి యిచ్చుటకు సాధ్యముకాదనీ అన్నారు. బంజరు భూముల విషయములో యిదివరలో యీ సంఘీయులు కొందరు దరఖాస్తు చేసి - భూములను పొందివున్నారనీ, యిప్పుడూ కావలసినవారు దరఖాస్తు చేసుకుంటే సావధానముగా ఆలోచించబడునని తెలియపరచారు.

శ్రీ వెంకట సుందరేశ్వరరావు (డిస్ట్రిక్టుబోర్డుమెంబరు,) శ్రీ కాపూరి పట్టాభిరామయ్య, శ్రీ కుడుపూడి ముత్యాలంగార్లు తమ సంఘమువారంతా కాంగ్రెసు అభ్యర్థికే బలపర్చి ఓట్లిచ్చి గెలిపిస్తామనీ, ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి గెలుచుట తథ్యమనీ చెప్పారు. వందనములతో సభ ముగిసింది.

పిమ్మట రాజమండ్రి ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్‌లో వైస్ ఛయిర్మన్ శ్రీ అప్పన రంగారావు, డైరక్టర్లు కొల్లి అప్పలస్వామి, దేవతి రామమోహనరావు, నూకిడి అప్పారావుగార్లతో టేనీరు సేవించి, ఆజాద్ హిందీ ఫౌజులో సేతాజీ సర్దారుగా పనిచేసిన, కర్నల్ డి. యస్. రాజుగారి నర్సింగుహోమును సందర్శించి, వారిచ్చిన ఉపాహారములు స్వీకరించి, గవర్నేశ్వరమునకు వెళ్లారు.

ఓటర్ల జాబితాలో సవరణల విధానం

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, నవంబరు 19: ఓటర్ల జాబితాలో తండ్రిపేరు, భర్తపేరు ఇంటి నెంబరు ఉద్యోగము అచ్చు గుమాస్తా తప్పులు, ఉన్నయెడల వానిని సవరించుకొనుటకు, జాబితాలో ఓటరుగా లోగడ తేరిఉన్నవారు, ఎలక్టోరల్ రిజస్ట్రేషన్ ఆఫీసరుకు వ్రాసుకొంటే ప్రజాప్రాతినిధ్య చట్టనిబంధన 12(2) క్రిందవారు సవరణ చేయుగలరని ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఇందు నిమిత్తం నిర్ణీతమైన ఫారం యేమీ లేదని, మామూలు ఉత్తరంవ్రాస్తే చాలునని గూడా తెలియజేశారు. పేరును ఓటర్ల జాబితాలో ఒక నియోజకవర్గంనుండి మరొక నియోజకవర్గానికి మార్చుకోదలచినవారు ఒక నియోజకవర్గంలో చేర్చినందుకు నమూనా 8 లో ఆక్షేపణ, నమూనా 7 లో ఫలానా నియోజకవర్గంలో చేర్చమని క్లయిము పెట్టుకోవలసి ఉంటుంది. క్లయిము చేయునపుడు ఫారం 7 లో మొదటి జాబితానుండి పేరును తీసివేయవలసినదిగా కోరినట్లు నమూనా 8 లో ఆక్షేపణ తెలిపినపుడు యింకో జాబితాలో పేరును చేర్చమని క్లయిము చేసినట్లు స్పష్టంగా రూఢి పర్చాలి. జాబితాలోని పేర్లను తప్పు ఒప్పులను సరిచేయించుకొనుటకు గూడా నమూనా 7 ను ఉపయోగించవచ్చును. కొంతమంది స్త్రీ ఓటర్లు ఫలానావారి భార్య అని మాత్రం నమోదు అయి ఉండవచ్చును. జాబితాలో ఓటరుపేరు విధిగా ఉండవలసి ఉన్నందున యిటువంటివి చెల్లుబడిగాదు. స్త్రీ ఓటర్ల పేర్లను తెలుసుకొని జాబితాలో నమోదు చేయవలసినదిగా ఎలక్టరల్ ఆఫీసర్లకుఉత్తర్వులు యిచ్చినట్లుగూడా ప్రభుత్వం వారు తెలియజేశారు. ఇటువంటి ఓటర్లెవరైనా ఉన్నవారు వెంటనే ఎన్నికనిబంధన 12 (2) క్రింద ఎలక్టరల్ రిజస్ట్రేషన్ ఆఫీసరు చర్య తీసుకొనుటకు వీలుగా దరఖాస్తు చేసుకోవలసినని ప్రభుత్వంవారు తెలుపుతున్నారు.

ఫారం 8 లో అధిక్షేపణలు క్లయిములు చేయువారు ఫారంలోని అన్ని గళ్ళను పూర్తిగా వ్రాయాలి. ఆక్షేపణల సందర్భమున ఆక్షేపణలు తెలిపినవారికి ఆక్షేపించబడినవారికినోటీసు జారీ చేస్తారు. క్లయిము చేసినవారికి విచారణ తేదీ తెలియపరుస్తారు. సవరణలుచేయు అధికారులు లోగడ నిర్ణయించుకొన్న కార్యక్రమము ననుసరించి యీ ఆక్షేపణలను క్లయిములను పరిష్కరిస్తారు. మద్రాసు నగరంలో క్లయిములు ఆక్షేపణల విచారణ కలెక్టరు ఆఫీసులో జరుగుతుంది. జిల్లాలలో రిజైజింగు అధికారుల కేంద్ర కార్యాలయంలో జరుగుతుంది. ఆక్షేపించిన తగు సాక్ష్యము, విచారణకు హాజరు కావలసి ఉంటుంది. విచారణ పూర్తికాగానే, రిజైజింగ్ అధికారుల నిర్ణయాలతో రిజిస్ట్రేషన్ ఆఫీసరు సవరణల నికర జాబితాను ప్రకటిస్తారు. ప్రస్తుతమిక జాబితా, ఈ సవరణల నికర జాబితా కలసి ఎన్నికలకు తుది ఓటర్ల జాబితా అవుతుంది.

రిపా॥ మజ్దూర్ ప్రజాపార్టీ లక్ష్యాలు

యస్. వి. రామమూర్తిగారి వివరణ

ఏలూరు, నవంబరు 19: నేడిచ్చట ఆంధ్ర కిసాన్ మజ్ దూర్ ప్రజాపార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఉపక్రమిస్తూ, శ్రీంతి రామమూర్తిగారు మూడు ముఖ్య లక్ష్యాలను ప్రజాపార్టీ సాధించదలచిందని వివరించారు. ఆ లక్ష్యాలు :—

"గోదావరినదిపై రిజర్వాయరు నిర్మాణం మద్రాసునగరంపై ఆంగ్లుల హస్తత్యాగం సాధించడం, ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడం, అధికంగా వరిపంట పండించడానికి పీలైనంత ప్రోత్సాహమివ్వడం.

ఆంధ్రరాష్ట్ర విషయం ప్రస్తావిస్తు, మద్రాసు రాష్ట్రం పరిపాలనా సౌలభ్యానికి వీలైనంత విస్తీర్ణంగా ఉన్నదని అందువల్ల ఉత్తర మద్రాసు ఒక రాష్ట్రంగాను, దక్షిణ మద్రాసు యింకో రాష్ట్రంగాను యేర్పాటు చేయడం సముచితమన్నారు. మద్రాసు ఆంధ్ర ప్రాంతంలో పుట్టిన నగరం. ఆహారానికి, నీటికి గూడా - ఆంధ్ర దేశం నదులపై ఆధారపడి ఉండాల్సిందే. భారతదేశంలోఅంతర్భాగంగా ఉన్న ఆంధ్ర, తమిళ రాష్ట్రాల మధ్య స్నేహం పూర్వకమైన ఒప్పందం ఉండాల సేవాణ్ణి నేను. కనుక ఆంధ్ర రాజధానిని ఉత్తర మద్రాసులోను, ఆంధ్ర పోనూ మిగతి రాష్ట్ర రాజధాని దక్షిణ మద్రాసులోనూ ఉండాలి." నేషనల్ ప్లానింగ్ కమిషన్ ప్రణాళికలో, వరి ధాన్యం ఉత్పత్తికి ఒక నిర్దిష్టమైన పథకం ఉండడం అవసరమని రామమూర్తిగారు చెప్పారు" అన్నిరకాల ధాన్య ఉత్పత్తికి ప్లానింగ్ కమిషన్ ఒక గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించుకొన్నది. కాని వరిధాన్యం యెంత ఉత్పత్తి చేయాలనే విషయం స్పష్టంగాలేదు. సాగువల్ల, తగిన ఎరువుల వల్ల దక్షిణాదిన బియ్యం అధికోత్పత్తి పథకం సాధ్యమౌతుందని చెప్పారు. ఇలాంటిపథకం కోసం దక్షిణాదివారు పట్టిడి చేయడం అవసరమని చెప్పారు.

రాష్ట్ర శాసనసభకు, ప్రజా సభకు (ప్రజాపార్టీ తరఫున నిలచే అభ్యర్థులను ప. గోదావరిజిల్లా ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నోటీసు

1950 మద్రాసు సిటి ఇంప్రూమెంటు ట్రస్టు అక్టు 47 వ సెక్షన్‌క్రింద నోటీసు.

పులియూర్ ఏరియా జనరల్ ఇంప్రూమెంటు అండ్ స్ట్రీట్ స్కీము.

ఇందు మూలముగ తెలియపరచునదేమనగా, దిగువ షెడ్యూలులో వివరింపబడిన హద్దులలోనున్న ఏరియాకు మద్రాసు సిటి ఇంప్రూమెంటు ట్రస్టీల బోర్డువారు జనరల్ ఇంప్రూమెంటుఅండ్ స్ట్రీటు స్కీమును తయారు చేసియున్నారు.

దిగువ డాక్యుమెంట్లతో పాటు స్కీముయొక్క వివరములన్నియు ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. నుండి సా. 5 గం. వరకు) మద్రాసు, త్యాగరాయనగరు, నం. 60, గోపతి నారాయణస్వామి రోడ్డువందలి బోర్డు ఆఫీసులో ఉచితముగా చూచుకొనవచ్చును.

(a) స్కీముయొక్క డ్రాఫ్టు ప్లానులు,
(b) స్కీములో (ప్లాను నం.1) చేరిన ఏరియా పటము.
(c) అక్వయిరు చేయదలచిన భూమి స్టేటుమెంటు.
(d) బెటర్‌మెంటు రుసుము వసూలు చేయదలచిన భూముల స్టేటుమెంటు.

8. పై 2 వ పేరాలో (a) నుండి (d) వరకుగల అయిటములలో తెలిపిన డాక్యుమెంట్ల కాపీలు రు. 8-8-0 లు రొక్కం చెల్లించిబోర్డు చేర్మన్ గారి నుండిపొందవచ్చును. స్కీములో భాగముగా వున్న నం. 2 ప్లాను కాపీలు గూడా రు. 2-8-0 చెల్లించి చేర్మన్ గారి నుండి పొందవచ్చును.

4. స్కీములోనున్న ప్రపోజలుకు ఏవైన ఆక్షేపణలున్న యెడల 12-1-1952 తేదీ లోపుగా బోర్డు చేర్మన్‌గారికి తీసుకొనబడును.

ఏరియా హద్దులు.

ఉత్తరము: పులియూర్ గ్రామం ఎస్. నం. 1890, 1274 to 1295, 541, 554, 250, 228 ఉత్తరపు హద్దుగీత, ఎరికరైరోడ్డు, భాగములు కార్పొరేషన్ డ్రెయినేజి చానెల్.

తూర్పు: చూళైమేడు రోడ్డు.

దక్షిణం: ఆర్కాటు రోడ్డు.

పడమర: ఎస్. నం. 1890, 1891, 1892 పడమటిహద్దు, ఎస్. నం. 1896 భాగము, పులియూర్ గ్రామం ఎస్. నం. 1897 భాగం.

మద్రాసు సిటి ఇంప్రూమెంటు ట్రస్టీల బోర్డువారి తరఫున జారీ ప్రకటింపబడినది.

ఏ రాఘవరెడ్డి,
చేర్మన్.
త్యాగరాయనగరు, 10-11-51.

HTC
DIESEL ENGINES
7, 10 & 21 H.P.
SOLE AGENTS:
HONESTY
TRADING CORPORATION
BEAUMON CHAMBERS,
MEDOWS ST., BOMBAY I.
M.A.S.

మద్రాసుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
ఏకో ఇంజనీరింగ్ కంపెనీ,
2, ఎర్రబాలు చెట్టి వీధి,
మద్రాసు-1. ఫోన్: 3979.
MAS

మద్రాసు రేసులు
1951-52
నవంబరు మీటింగు
మొదటి రోజు
ఆదివారం: 25 నవంబరు 1951.
రెండవ రోజు
బుధవారం: 28 నవంబరు 1951.
'రేస్ క్లబ్' కప్.

లివర్‌జన్
శీఘ్రమైన మలబద్ధతయందును, తీర్థకోశమునకు సంబంధించిన అజీర్ణయందును, ఉదరములో గాలి చేరుటవలన కడుపు ఉబ్బుయందును, అతిత్రేన్పుయందును, ఆకలి తగ్గిపోయినప్పుడును—నిన్న, పెద్దలకు రాలమందిది.— (రక్త హీనత, రేక వెంటెలాడు

BCM Mantles.

ప్రతి చోట దొరకును.

మద్రాసు - ఫోను

5/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు

మనోహరమైన చల్లదనం హాయి కలిగించును

బెంగాల్ కెమికల్ వారి

గోల్డ్ అమ్లా

తల నూనె

దాని నాణ్యత, సువాసన సాటిలేనివి. వుక్కులముగా శిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది.

నేటి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద సీసాలన్నిటి లోను దొరకును.

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్‌పూర్

ఏజంట్లు:

ఎస్. దేశాయ్‌గౌండర్ & కంపెనీ, 41, బందరువీధి, మద్రాసు.

అమృత ప్రాసు

సర్వమోహములు మేహపొడులు, జిల్లేడు, దర్భవ్యాధులు, మలబద్ధము, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కాళ్లు చేతులు మండలు, తిమ్మిరెలు మొదలగునవి హరించి, రక్తమును శుద్ధిపరచి, వృద్ధినొందించును. 20 తు. డబ్బా రు. 3/8/- పి. పి. రు. 0-14-0 అ.

వైద్య దూబుంబ సుబ్రహ్మణ్యం

ఇండియన్ మెడిసిన్ హౌస్

బుకింగ్ హాంపేట - విజయవాడ. 2.

(లక్ష్మీ టాకీస్ వద్ద)

మూలవ్యాధి సమూలంగా కుదురుటకు



అడెన్సా

హాడెండి.

(జర్మనీ నుంచి క్రొత్త స్టాకు వచ్చినది.)

* వెంటనే రక్తస్రావము అరికట్టును.
* మొదటిసారికే శమనము కలుగును.
* ఆపరేషన్ అవసరములేదు.

ప్రసిద్ధులైన డాక్టర్లచే శిఫారసు చేయబడినది.

ఏకెమిస్టుల స్టోరులోనైనా దొరకును.

స్టాకిస్టులు: దాదా అండ్ కో.,

సైదాపేట్ నాయక్ వీధి, పి. టి. మద్రాసు.

హైదరాబాదులో మరి కొన్ని నికరపు నామినేషను

హైదరాబాదు, నవంబరు 19: ఇవ్వాళ ప్రధాన ఎన్నికల కార్యాలయంలో ఈ క్రింది మరికొన్ని నికరపు నామినేషన సంగతి తెలియవచ్చింది.

సంస్థాన శాసనసభ

నిజామాబాదు:- మహమూద్ దవార్ హుసేన్ (కాం), డి. ఆర్. గంగారెడ్డి (సో), నరహరిరావు, గంగారావు [స్వ].

కామారెడ్డి:- నికల్ రెడ్డి [కాం], నారాయణరెడ్డి [కాం. రిజర్వుడు], రామారావు [కాం], బి. కిషన్ [స్వ.]

దీచ్పల్లి- జి. నారాయణరావు [కాం], శ్రీనివాసరావు [కాం].

ఆర్మూరు:- కె. హనుమంతరెడ్డి [కాం], జి. రాజారాం (సో), రాజేశ్వరరెడ్డి (కాం).

హుజూరాబాదు:- పి. నారాయణ్ [కాం], ఎ. కిషన్‌రెడ్డి [సో], పుగుపోత్తం [డి. యస్], రిజర్వుడు-జగన్నాథం (కాం), వెంకటఖాన్ (సో), గోపాలరెడ్డి (స్వ).

పాకాల:- జమలాపురం కేశవరావు [కాం], గోపాలరావు -(డి. యస్), లక్ష్మీరెడ్డి, కేశవరావు, యస్. నారాయణరావు, వెంకటేశ్వరరావు, జనార్దనరెడ్డి (స్వ),

మహబూబాబాద్:- నరోత్తమరెడ్డి (కాం), కె. శ్రీనివాసరావు (డి. యస్), ఎ. వెంకట రాజయ్య (స్వ), రిజర్వుడు- పి. మల్లికార్జున్ (కాం), బి. యం చంద్రరావు (షె. షె.) యస్. రామస్వామి (స్వ).

ఆలేరు:- కంచర్ల రామకృష్ణారెడ్డి [కాం], ఆదుట్ల కమలాదేవి, చంద్రసుప్త, లక్ష్మీనారాయణ్ [డి. యస్].

బాల్కొండ:—రంగారెడ్డి (కాం) అనంతరెడ్డి (సో), నారాయణ రెడ్డి (కాం).

కోస్గీ:—మహాదేవమ్మ (కాం) మద్దన్నాల్ (సో), సంగప్ప, ఇరప్పణ్ణ (స్వ).

యల్బుర్గ:—వీరభద్రప్ప (కాం), సంగప్ప, బసలింగగౌడ్, అయ్యాక్ గౌడ్ (స్వ).

గంగావతి:—శేషరావు (కాం), మహంతియ్య (సో), హిరేమఠ్ కొండామప్ప, కొట్రప్ప, జె. రామాచారి (స్వ).

భల్కి:—గుండే రావు (కాం), శంకరప్ప (సో), బాబూరావు (డి).

ఖేడ్:—రామలింగస్వామి (కాం) కె. సీతారాం [డి], తులసీరాం [పి. డబ్ల్యు].

ఖమ్మం:—కొలిపాక కిషన్‌రావు [కాం], ఆర్. బాలగురుమూర్తి [డి], బి. కృష్ణయ్య [డి], యం. నరసయ్య [డి], కె. వేదగిరిరావు [సో], జి. ఉపేంద్రరావు బూచార్, రామచంద్రయ్య [స్వ], రిజర్వుడు—యం. యస్. గురుప్రకాశ్ [కాం], యం. రామకృష్ణరావు [సో], సి. పురుషోత్తం [షె. షె.], నీలం మైసయ్య [డి].

కిన్నెర్:—జె. వి. నరసింగరావు [కాం], శ్రీహరి [కాం], లక్ష్మణరావు [డి], వెంకటరావు [స్వ].

సిద్దిపేట:—వి. రాజేశ్వరరావు [కాం], ఎ. గురవారెడ్డి [డి], విశ్వనాథం [డి], వి. రాజారెడ్డి [స్వ].

చిన్నకొండూరు:—బి. వెంకటరామ నరసింహారావు [కాం], కె. వి. రామారావు [డి], పులిజాల హనుమంతరావు, వీరభద్రరావు, తాడిసెట్టి నరసయ్య [స్వ].

మొహియుద్దీన్, నారాయణరెడ్డి నామినేషన్ల అంగీకరణ

హైదరాబాదు, నవంబరు 19:— హైదరాబాదు సిటీనుంచి ప్రజాప్రతినిధి సభకున్ను, పాలిబండనుంచి శాసనసభకున్ను నిలువదలచుకొన్న కమ్యూనిస్టు అగ్రనాయకుడు మక్దూం మొహియుద్దీన్ యొక్క, సిటీనుంచి ప్రజాప్రతినిధి సభకు నిలువదలచుకొన్న అతార్ రహ్మాన్ యొక్కా, భువనగిరినుంచి శాసనసభకు నిలువదలచుకొన్న కమ్యూనిస్టు నాయకుడు రావి నారాయణ రెడ్డిగారియొక్క నామినేషనను రిటర్నింగు ఆఫీసరు నేడు స్వీకరించారు.

వోటర్ల జాబితాలో సైజాంపేరు

హైదరాబాదు, నవంబరు 19:— సంస్థానం మొత్తంమీదగల 90 లక్షల మంది వోటర్ల జాబితాలో హైదరాబాదు రాజప్రముఖ్ నిజాం నవాబు పేరు కూడా ఉంది.

గుంటూరు ఉపాధ్యాయుల మహాసభ

అధ్యాపోపన్యాసం

గుంటూరు, నవంబరు 18: మహాసభకు అగ్రాసనాధిపతి వహించి పాలన్ గారు. ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను గమనించి, ప్రభుత్వం అధ్యాపకులకు తగిన ప్రోత్సాహము వ్యాపలనీ, ఉపాధ్యాయ పదవి గౌరవ ప్రతిష్ఠలను కాపాడుతూ, ఉపాధ్యాయ వృత్తిని గొప్పదిగాని గిట్టుబాటు కాదనే ఊహకు తావు లేకుండా చేయాలని విన్నవించిరి.

ప్రస్తుతం ఉపాధ్యాయుల దుస్థితిని గురించి చెబుతూ, అతిని పదవి గౌరవనీయమైనదే అయినా సంఘంలో అతనికి అర్హమైన స్థానం లేదు. విద్యావిధానాన్ని నిర్ణయించడంలోనైనా అతనిని సంప్రదించేవారు లేరు. జీతమూ బహుస్వల్పం. ఈ నిగుత్సాహ లన్నింటిలో ఉపాధ్యాయుడు క్రుంగి కృశించి పోతున్నాడు. విద్యావిధాన నిర్ణయంలో, పరిపాలకులు, న్యాయవాదులు వైద్యులు వీరె అధిక ప్రాధాన్యం వహిస్తారు. ఈ దుస్థితిలోనుంచి అధ్యాపకులు పైకి రావాలి. దేశానికి ఉపయోగకరమగు విద్యా ప్రణాళికలు ఉపాధ్యాయులే నిర్ణయించాలి" అని అధ్యక్షులన్నారు:

ఆహ్వానసంఘాధ్యక్షుడు బి. గోవిందరావు గారు తమ ఉపన్యాసంలో యిలా అన్నారు "విద్యాలయాల్లో బోధనా శాఖలోని చిల్లరమల్లర విభేదాలు తొలగాలి. విద్యా మస్యలను విద్యావేత్తల సలహా లేక రాజకీయవాదులు పరిష్కరింప బూనుకోవడం శోచనీయం. విశ్వవిద్యాలయ కేంద్రంలో నేగాక వివిధ విద్యాలయాల్లో కూడా పరిశోధనకు అవకాశం కల్పింపబడాలి. తగిన బోధనా పుస్తకాలు జాతీయ భాషలో తయారయ్యేంతవరకూ ఇంగిలీషు బోధనా భాషగా ఉండాలి. ఇట్టి సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ విద్యాలయాలలోని ఉపాధ్యాయులకుగూడా అవకాశ మివ్వాలి."

తీర్మానము

ఈ దిగువ తీర్మానాలను సభవారు ఆమోదించారు.

అన్ని కాలేజీలకు ప్రాతినిధ్యంగల కమిషన్ను ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికారులను నియమించవలయునని, యీ కమీషన్ వారు కాలేజీ ఉపాధ్యాయ వర్గంవా రందరికీ ఒకేవృత్తి నిబంధనలను నిర్ణయిస్తు యూనివర్సిటీ కమిషన్ వారు పేర్కొనని ఉపాధ్యాయులకు కూడ యితర ఉపాధ్యాయులతోపాటు జీతములు నెక్కువచేస్తు తమ సిఫార్సులను యీ సంవత్సరాంతములోపల విశ్వవిద్యాలయాధి కారులకు నివేదించవలయునని తీర్మానించారు.

ఉపాధ్యాయులు పనిచేస్తున్న విద్యాలయాల్లో తమ పిల్లలకు ఉచిత విద్యకు అవకాశ మివ్వవలయునని మరో తీర్మానం చేశారు.

కాలేజీ నిర్వహణలో కలుగు నష్టంలో 2/3 వ వంతు భరించుటకు అంగీకరించినందులకు మద్రాసు ప్రభుత్వమును అభినందిస్తు పూర్తిస్థాయి ప్రభుత్వమే భరింపవలయునని ప్రభుత్వమును కోరుతూ కూడ తీర్మానించారు.

కొందర్ని డైరెక్టరుగా నియమించి వారి అధ్వర్యముక్రింద వివిధ కాలేజీల ఉపాధ్యాయ వర్గంవారు తమ లైబ్రరీలలోను, లేబరేటరీలలోను పరిశోధన చేయుటకు విశ్వవిద్యాలయమువారికి 'థిసీస్' సమర్పించుటకు వీలుగనట్లు పదుపాయములు కలుగచేయవలయునని కోరుటకు తీర్మానించారు.

జీతాలపంతో సెలవు తీసుకో నవసరంలేకుండా, ఉపాధ్యాయులు ఉన్నతి పరీక్షలకు చదువుకొనుటకు వీలుగా పదుపాయములు చేయవలయునని కోరుతూ తీర్మానించారు.

శ్రీ టి. యస్. పేలన్ (ఆంధ్ర క్రైస్తవ కళాశాల అధ్యక్షులు) అధ్యక్షులు గాను, హిందూకళాశాల ఉపాధ్యాయులు శ్రీ యల్. డి. శర్మగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

కాశ్మీర్ లోహసంపదల వినియోగం

అవకాశం వున్నట్లు జర్మన్ ఆర్థిక నిపుణుని అభిప్రాయం

శ్రీనగర్, నవంబర్ 18: కాశ్మీర్‌లో రాగి, నికెల్ గనులను లాభనాటిగా తవ్వించవచ్చునని, రవాణాసమస్యలను పరిష్కరించుకుంటే ఇనుము, బొగ్గు, అల్యూమినియం గనులను కూడా పని చేయించవచ్చునని ప్రఖ్యాత జర్మన్ ఆర్థికవేత్త డా॥ పాల్ నేడెక్కడ వెలడించాడు.

ఇండోనేషియా ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలమీద సలహాలిచ్చి స్వదేశానికి తిరిగి వస్తూ, కాశ్మీర్‌లో కొంతకాలం విశ్రాంతి తీసుకునేందుకు ఈయన వచ్చారు. కాశ్మీరు ముఖ్యమంత్రి అబ్దుల్లాతోనూ, సంస్థాన ప్లానింగు ఉద్యోగులతోనూ ఆయనసంభాషించి, కాశ్మీరు అభివృద్ధి పథకాలను గురించి తెలుసుకున్నారు.

గుల్మార్గ్, పహాల్‌గాంలను చూసి వచ్చినమీదట ఈయన కాశ్మీర్ ప్రకృతి సౌందర్యాన్ని ఎంతో మెచ్చుకుని, రవాణా చిక్కులు తొలగితే, విలాసయాత్రికులు ఇక్కడికి విపరీతంగా రాగలరని అన్నారు. స్విట్జర్లాండ్ యూరప్ ఖండానికి వినోదస్థలమయినే కాశ్మీర్ యూరప్రపంచానికి క్రీడారంగం కాగలదని ఆయన అన్నారు.

పశ్చిమ గోదావరిలో పిల్లల అపహరణ

భీమవరంలో యిద్దరి అరెస్టు

భీమవరం, నవంబరు 17: పిల్లలను అపహరించేవారన్న అనుమానంపై, స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శోభనాచలం, ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్ ఐ. సాంబశివరావు గారలు, నిన్న సాయంకాలం బస్సుస్టాండులో యిద్దరిని అరెస్టుచేశారు. ఇందులో ఒకడు గుడివాడ తాలూకా పెదపాలపర్రు గ్రామాస్థుడైన యెలిశెట్టి మారయ్య అని తెలియవచ్చినది. ఇతడు మతిచెడినవానిలా తిరుగుతున్నాడట. సోదా చేయగా 3 డబ్బీలమందు అనుమానాస్పదమైన రికార్డు దొరకినది. ఆ డబ్బీలను పరీక్ష నిమిత్తం మద్రాసు పంపుతున్నారు. రెండవ వ్యక్తి కొచ్చిక్ వాస్తవ్యుడట. ఈ మధ్య ఈ పట్టణంలో పిల్లల అపహరణ గురించి చాలా అలజడిగా ఉన్నది. తలిదండ్రులు పాఠశాలలకు పిల్లలను పంపడం లేదు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

రాజమండ్రిలో

నడింపలి సత్యనారాయణరాజుగారిలా తెలుపుతున్నారు. ఈ 16 వ తేదీ ఉదయం 10 గం. లకు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థి (వయస్సు 12 సం.) పుస్తకము మరచిపోయి తెచ్చుకొనుటకు యింటికి తిరిగి వెడుతుండగా దారిలో ఒకడు అతనిని పట్టుకొని గోనెసంచీలో నూటకట్టుకొని తీసుకొని వెడుతూ వెల్చూరుగ్రామం చేరుకున్నాడు. అదే వేళ ఆ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. అతడు మూట క్రిందకుదింపి కొంతసేపు ఆగగా యీలోగా బస్తాలో ఉన్న పిల్లవానికి మైకం తెలిసి కదులుతున్నాడు. గ్రామస్థులలో ఎవరో అదిచూచి బస్తా విప్పగా పిల్లవాడు బయటకువచ్చాడు.

రాయలసీమ బ్యాంకు కొట్టూరు బ్రాంచికేసు

ముద్దాయిలకు కఠినశిక్ష

బెల్లారి, నవంబరు 19: రాయలసీమ బ్యాంకు కొట్టూరు బ్రాంచికేసులో నమ్మకద్రోహం, కుట్ర నేరాలపై ఎ. సుబ్రహ్మణ్యం అతని సోదరుడు ఎ. ఎస్. రత్నంలకు అసిస్టెంటు సెషన్సు జడ్జీగారు తలా 3 ఏండ్లు కఠినశిక్ష విధించి, వెయ్యి రూ.ల జరిమానా విధిస్తూ యీవాళ తీర్పు చెప్పారు.

ఈ బ్రాంచి మాజీ యేజెంటు వై. శేషగిరిరావుకు 1 సం॥ర కఠినశిక్షను విధించారు. బి. వి. శేషగిరిరావును, మరి యిద్దరు నిందితులను, విడుదల చేశారు. (స్వ. వి.)

'శకునాలు నేర్చిన బల్లి'

కార్వార్, నవంబరు 19: బొంబాయి మద్యపాన నిషేధ చట్టానికి, బొంబాయి అబ్కారీ చట్టానికి వ్యాఖ్యానాలు రచించిన న్యాయవేత్త పి. డి. ఎన్నమాడీగారికి ఈ వేళ మద్యపాన నేరంమీద కార్వార్ మేజిస్ట్రేటు ఒక నెల జైలుదును, 100 రూ. జరిమానాను విధించారు. జరిమానా చెల్లించకపోతే మరి వారంరోజుల జైలు అనుభవించాలని నిర్దేశించబడ్డది. యు. పి. వి.

క్రీడారంగం

ఇంటర్ లభోసియేషన్ టెన్నిస్

బెంగుళూరు, నవంబరు 19: ఇంటర్ అసోసియేషన్ టెన్నిస్ టూర్నమెంటునందు నేడు సింగిల్సు ఆటలలో ఒకటి మద్రాసు, ఒకటి మైసూరు గెలుపొందినవి. రేపు బి. ఆర్. కపానిపతి, సంపత్ లోకనాథన్ (మైసూరు)లు, పి. ఎస్. శేషాద్రి, ఎస్. విష్ణుమోహన్ (మద్రాసు)లతో డబుల్సు ఆట ఆడుతారు. నేటి ఆటల వివరాలిట్లున్నవి. బి. ఆర్. కపానిపతి (మైసూరు), పి. ఎస్. శేషాద్రి (మద్రాసు); ఎస్. విష్ణుమోహన్ (మద్రాసు), బి. ఆర్. బసవరాజ్ (మైసూరు)ను ఓడించారు.

రంజీ ట్రాఫీ క్రికెటు

మహారాష్ట్ర జట్టునకు బరోడా జట్టునకు కొల్హాపూర్‌లో జరుగుతున్న రంజీట్రాఫీ క్రికెటు పోటీయందు మొదటి ఇన్నింగ్సు ఆధిక్యం మీద మహారాష్ట్రజట్టు గెలుపొందింది. మొదటి ఇన్నింగ్సులో బరోడా 111, మహారాష్ట్ర 251 పరుగులు చేశారు.

తూర్పు పంజాబు జట్టునకు ఢిల్లీ జట్టునకు ఢిల్లీలో జరుగుతున్న రంజీ ట్రాఫీ క్రికెటు పోటీయందు మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంమీద తూర్పు పంజాబుజట్టు గెలుపొందింది. మొదటి ఇన్నింగ్సులో తూర్పు పంజాబుజట్టు 380, ఢిల్లీజట్టు 281 పరుగులు చేసినవి.

గుంటూరులో క్రికెటు పోటీ

గుంటూరు, నవంబరు 18: ఇక్కడ రిజర్వు గ్రౌండ్సులో హిందూకాలేజి జట్టునకు మస్తాన్ రావు జట్టునకు జరిగిన క్రికెటు పోటీయందు 26 పరుగుల ఆధిక్యంతో హిందూ కాలేజీ జట్టు గెలుపొందింది. హిందూకాలేజి మొదటి ఇన్నింగ్సులో 100 పరుగులు చేసింది. వేణుగోపాల్ 44 పరుగులు చేశాడు. మస్తాన్ రావు 48 పరుగులకు 3 వికెట్లు తీసుకొన్నాడు. మస్తాన్ రావు జట్టు మొదటి ఇన్నింగ్సులో 76 పరుగులు చేశారు. చెల్లాయి 22 పరుగులు, ఎం, కె. ఆర్. 46 పరుగులకు 6 వికెట్లు, రామారావు 28 పరుగులకు 2 వికెట్లు. కామేశ్వరరావు 24 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నారు. స్వ. వి.

రేడియో

సమయము 22 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము పేరొందిన కవిదమయంతి అహ్మదుఖాన్ ప్రసంగం 1 మద్రాసు (బి) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 2 మద్రాసు (బి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు నదీతీర నాగరికత బ్రైరసదీతీరము ప్రసంగం బందాంతరమునవలసిన పశ్చిమ ఆఫ్రికా ప్రసంగం. టి. ఎస్ నారాయణమూర్తి పాఠశాలా దినచర్య. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు జనికనంపద మూగనీస్ ప్రసంగం ఎం సోమనాదరాజు (పశ్నలు జవాబులు నిర్వహణ ఎం. సూర్యనారాయణమూర్తి ఆటపాటలు పాల్గొనువారు విషప్ ఆకారియా పాఠశాలా విద్యార్థులు.

సా॥ 5-30 విడదవోలు ప్రభావతి 5-50 కె. కనకారావు సితార్ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) ఎం ఎస్. రామారావు 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి రచన సర్వహణ ఎస్. రాధాకృష్ణదాస్ నాదనాదం తరంగం. విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి వత్తిన తృప్తి 7-30 సంగీత కీర్తన 7-45 వారి నాటిక రచన వింజమూరి శివరామారావు 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 విడదవోలు ప్రభావతి 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతావళి వత్రి నత్యవతి 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 కె. గోపాలకృష్ణరావు 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహాకవులు వివేకవారత జాతీయగీతం నాయకుడు దృష్టుడు ప్రసంగం జి. లక్ష్మీకాంతమ్మ పాటంగివాద్యము వంతృప్తనాటిక 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి) 2-10 (బి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్యసంగీతం (రి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 డి. కె. పట్టమ్మాళ్ (రి) 7-30 (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలిం సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 దీప్రజా నిలయ విద్యానిధి 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 (ఎ) వరె 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కొబ్బరి ఆహారము ప్రసంగం భా॥ పెమ్మరాజు శేషగిరిరావు 7-45 గీతమంజరి (రి) 8 దక్షిణభారత జానపదగేయాలు తిరువనంతపురం 8-15 (ఎ) వరె 9-30 వి. ఎం కృష్ణమూర్తి 10 సినిమాపాటలు (రి) 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 ఎం.ఎస్. మహాదేవన్ 7-50 అబ్దుల్ రహమాన్ పారిక ఆంగ్లమున వా॥ 8-15 అరవిందపూర్ 8-30 అబ్దుల్‌రహమాన్ ధాదీ 8-50 కన్నడలాల్.

సా॥ 12-30 రికార్డులు 1 శ్రీ సంసార్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 బాలవినోదం కథల అక్కయ్య గోపువాద్యం (రి) ప్రశ్నలు జవాబులు నవ్వుపువ్వులు బాలగోష్ఠి 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 నాదస్వర వాద్యము 6-45 గ్రామసీమ గీతావళి పి. వి. ఆర్. పాండ్రి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ సలహాలు ఇం శ్రీరంగం ప్రసంగం వి. ప్రభాకరరావు లేఖావళి నగరవాసి విశేషాలు మార్కెటు దరలు వాతావరణము 8-15 ఉర్దూలో ప్రసంగవార్తా సమీక్ష 8-30 అరవిందపూర్ 8-40 ఆంగ్లమున దర్శ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 శ్రోతలు కోరిన రికార్డులు 10-15 ముగింపు.

కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబరు 20: రేపు సాయంకాలం ఐదున్నర గంటలకు రాజకోటలో రాజనాపార్కువద్ద కార్పొరేషన్ బ్యాండువాద్య సమ్మేళనం ఉంటుంది.

చీనా వైజ్ఞానిక సభ్యులకు సన్మానం

చీనా వైజ్ఞానిక సంఘసభ్యులకు మద్రాసు కార్పొరేషనువారు 22 వ తేదీనాడు ఒనంగే పౌరసన్మానం అలూకు సమీపమున మద్రాసు రేడియో కేంద్రంవారు ప్రసారంచేస్తారు. దీనిని అరోజురాత్రి 9-30 గంటలకు మద్రాసు (బి) లో వినవచ్చును.

రోవర్స్ కప్ ఫుట్‌బాల్

బొంబాయి, నవంబరు 19: రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటునందు నేడు కలకత్తా ఆర్యన్సు జట్టునకు, లాహోర్ రెడ్సు జట్టునకు తిరిగి 'డ్రా' అయినది. ఇరుపక్షములు చెరి ఒక గోలు చేసినవి.

కాశ్మీర్

అన్నిదగ్గులకు ఉపయోగపడు

గోదావరి కాస్ట్, రాజమండ్రి

మద్రాసు పోర్టు ట్రస్టు

టింబర్ యార్డు పద్దు పోర్టు ట్రస్టు (ట్రాన్సులోనుండి బూడిద, బొగ్గు పేణిలు, దుమ్ము తీసివేయుట

హార్బర్ ఆవరణలో నుండి

1952-వ సం॥ జనవరి 1-వ తేదీ మొదలు ఒక సంవత్సరమువరకు బూడిద, బొగ్గు కణికలు, దుమ్ము తీసివేయుటకు వీలు పిలిచి కవర్లలో టెండర్లు ట్రాఫిక్ మేనేజరుగారికి 1951-వ సం॥ డిశంబరు 3-వ తేదీ సోమవారము సాయంత్రము 3 గంటల వరకు తీసుకొనబడును.

షెర్టు 1-కి రు 0-8-0 లు చెల్లించి మద్రాసు పోర్టు ట్రస్టు, చీఫ్ అకౌంటెంటు ఆండ్ ఫైనాన్షియల్ అడ్వయిజరునుండి టెండరు పరతుల కాపీలు, అగ్రిమెంటు ఫారము, దరఖాస్తులమీద పొందవచ్చును. ఈసొమ్ము వాపసు చేయబడదు.

ఎల్. ఏ. అబ్రహాం,

మద్రాసు, 19-11-51. } ట్రాఫిక్ మేనేజరు, మద్రాసు పోర్టు ట్రస్టు.

మద్రాసు కార్పొరేషన్

వాటర్ వర్క్సు డిపార్టుమెంటు

కంట్రాక్టు ఎం. డబ్ల్యు. ఎస్. నం. 46.

టెండరు నోటీసు

పోతియనుము వాటర్ సప్లయి

మెయిన్సు జాయింటు చేయుటకు పనికి వచ్చు బర్మా రిఫైండ్ లేదా దానికి సమానమైన మంచి రకము లెడ్‌సీసము (Pig Lead) 10 టన్నులు సప్లయి చేయుటకు టెండర్లు మద్రాసు కార్పొరేషన్ కమీషనరు గారికి 1951-వ సం॥ డిశంబరు 3-వ తేదీ సోమవారము సాయంత్రము 3 గంటల వరకు తీసుకొనబడును.

టెండరు, కంట్రాక్టు అచ్చు ఫారములు ఒక్కొక దానికి రు. 2/- లు చెల్లించి, మద్రాసు కార్పొరేషన్ వాటర్ వాక్సు యింజనీరునుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. అట్టి ఫారములలోనే టెండర్లు విచారింపబడును.

ధరావతు సొమ్ము క్రింద కార్పొరేషన్ ట్రెజరీలో రు. 500/- లు చెల్లించి పదరు చలాన్ రశీదును ప్రతి టెండరుతో జతపరచి పంపవలెను. లేనియెడల టెండరు విచారింపబడదు.

సి. నరసింహం,

కమీషనరు,

16-11-51. రిప్పన్ బిల్డింగ్సు.

చిన్న టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా,

కాకినాడ సమీపమున తాళ్లరేవు వద్ద కోరింగనది మీద ఒక నీళ్లగొట్టము (Syphon) కట్టుటకు ధవళేశ్వరం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు గారినే ధవళేశ్వరంలో వారి ఆఫీసు నందు 5-12-51 సా. 4 గం. ల వరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

అమ్మకం పన్నుతో సహా రు 10-2-6 లు చెల్లించి వ్రాతమూలకమైన దరఖాస్తు మీద గోదావరి ఈసరల్ డివిజన్ మేనేజరు నుండి నిర్ణీతమైన టెండరు ఫారము, డ్రాయింగులు షెడ్యూల్సు వగైరాల సెట్టుతో సహా పొందవచ్చును. ఈ సొమ్ము ఏ సందర్భములోను వాపసుచేయబడదు.

టెండరుతో రు 10,000/-లు ధరావతు సొమ్ము చెల్లించవలెను. పని 30-6-52 ఆఖరు లోపల పూర్తి చేయవలెను.

సి. శేషావతారం,

15/11, సూపరింటెండింగ్ ఇంజనీరు.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

మద్రాస్ స్టేట్ హాండ్‌లూంవీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,

చేనేత పట్టుపుల బోరు వర్తకులకు అపూర్వమైన అవకాశము

పై సొసైటీ కో-ఆపరేటివ్ మార్కెటింగు డిపో, సేలం నం. 66/788, పెయిన్ బజారు వీధియందు 24-11-51 తేదినుండి ప్రారంభింపబడును. అచట 40 నుండి 100 నంబరు వరకు గ్యారంటీ రంగులలోను స్పెషలిస్టికిపనులలోను సేలం జిల్లా సహకార సంఘముల చేనేత పనివారిచే తయారుచేయబడిన జాజాకు రకముల చీరలు, ధోవతులు, అంగవస్త్రములు మొదలైనవి అమ్మబడును.

ప్రతి సోమవారము టెండరు పద్ధతిమీద అమ్మకము జరుగును.

C. THIRUNAVUKKARASU,

రీజియనల్ మార్కెటింగు ఆఫీసరు, తిరుచిరాపల్లి.

ప్రకటన

ఈ క్రిందిస్థలములలో మా ఆంధ్ర దైనిక సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిభాగ్యతిపై విక్రయించుటకు క్రొత్తగా ఈ క్రిందివారిని 20-11-1951 నుండి నియమించడమైనది.

ఊరు	జిల్లా	క్రొత్త ఏజంటు పేరు.
ఖుర్దాగోడ్డు	B. N. Rly	Sri R. M. Ghosh Garu
వైరెడ్డిపల్లి	చిత్తూరు	శ్రీ K. G. వెంకటాచలపతిగారు
పలమనేరు	,,	K. మునిరాజస్వామి

మేనేజరు. ఆంధ్రపత్రిక.

విజ్ఞాపనము చేయుయేసు

యేసుప్రభువు యింకను తండ్రికి శిష్యుడు మాత్రమే గాక వారివలన వారందరు ఏకము కావలె దేవుడాయనను ప్రేమించునట్లు చున్నాడని లోకము తెలిసికొను యునయందు విశ్వసించు వారందరు గ్రహించుమని ప్రార్థించెను. ప్రార్థనచేయుచున్నాడు. ఆయన సువార్తవిని యేసునందు విశ్వసించిన వారందరు ఏకము కావలె నని. ఆ ప్రేమగుణచే దేవుడు వారినికూడా ప్రేమించునని యు తానెక్కడుండ